www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

RNI No.APTEL 2010/33408
ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
చీఫ్ ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు, 9441284503

మంగళవారం | 2-9-2025 | సంపుటి: 15 | సంచిక: 80 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## ఉమ్మడిగా ముందుకెళ్దాం

### ప్రపంచ శాంతి, సుస్థిరతకు భారత్-రష్యా సంబంధాలే మూలస్తంభం

**ప్రధానమంత్రి మోదీ ఉద్ఘాటన**

**చైనాలోని తియాంజిన్‌లో రష్యా అధినేత పుతిన్‌తో భేటీ**

**ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు నేతల చర్చలు**

తియాంజిన్: ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి, సుస్థిరతలకు భారత్-రష్యా సంబంధాలే మూలస్తంభమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టంచేశారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం రెండు దేశాలు భుజం భుజం కలిపి పనిచేస్తా యని, ఉమ్మడిగా ముందుకెళ్తాయని అన్నారు. చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ సోమవారం రష్యా అధినేత పుతిన్‌తో సమావేశమ య్యారు. ద్వైపాక్షిక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆర్థికం, ఇంధనం, ఎరువులు, వాణిజ్యం, అంతరిక్షం, సాంస్కృతిక, భద్రత

(మిగతా 2వ పేజీలో)



## కాళేశ్వరంను మూసేసే కుట్ర

**గోదావరి జలాలను ఆంధ్రాకు తరలించే పన్నాగం**

**మోదీ, చంద్రబాబుతో కలిసి రేవంత్ కుతంత్రాలు: కేటీఆర్**



## నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి

### ::: సుప్రీంకోర్టు

హైదరాబాద్ : తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని అత్యున్నత న్యాయస్థానం సు ప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను ఈ సందర్భంగా సుప్రీంకోర్టు సమర్థిం చింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదివితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్‌లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటుందనే షరతు సుప్రీంకోర్టు పెట్టింది. లోకల్ రిజర్వేషన్లపై తెలంగాణ ప్ర భుత్వం గతంలో జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా సుప్రీం కోర్టు

(మిగతా 2వ పేజీలో)

## ఏ సవాల్‌కైనా సిద్ధం

### ఆ భావజాలం నచ్చకపోతే వాదించి గెలవాలి కానీ.. దాడి చేసి అంతం చేస్తామంటే కుదరదు

**ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తెలుగు బిడ్డ**

**ఆయన విజయం కోసం తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పార్టీలు కృషి చేయాలి**

**సుదర్శన్‌రెడ్డి అభినందన కార్యక్రమంలో సీఎం రేవంత్**



హైదరాబాద్ : నక్సలిజం అనేది ఒక భావజాల(ఫిలాసఫీ)మని, అది నచ్చనప్పుడు వాదించి గెలవాలే తప్ప దాడి చేసి, అంతం చేస్తానంటే కుదరదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియా కూటమి తరపున బరిలో ఉన్న ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నక్సలైట్ అంటూ ఓ జాతీయ నాయకుడు మాట్లాడుతున్నారని కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఓ హెూటల్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీపీఐ అగ్రనేత నారాయణ, సీపీఎం

(మిగతా 2వ పేజీలో)



## ఆ ఇద్దరి వల్లే కేసీఆర్‌కు మరక

### ::: కల్వకుంట్ల కవిత

**కాళేశ్వరం అంశంలో హరీశ్, సంతోష్‌రావుల పాత్ర**

**వారిని కాపాడుతూ కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నారు**



## హైడ్రోజన్ బాంబు త్వరలో పేలుస్తా!: రాహుల్

**ఓట్ల చోరీపై మరిన్ని నిజాలు బయటపెడతా**

**'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో రాహుల్**

పాట్నా: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ సంచలన ప్రకటన చేశారు. దేశంలో జరుగుతున్న ఓట్ల చోరీపై ఇప్పటికే అణుబాంబు పేల్చానని, త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తానని పేర్కొన్నారు. ఓట్ల దొంగతనంపై

(మిగతా 2వ పేజీలో)

## బిజెపిలోకి వకుళాభరణం కృష్ణమోహన్





## త్వరలో 408 వక్షా గ్రామాల్లో రీసర్వే

### ::: మంత్రి పొంగులేటి



# ఏ సవాల్‌కైనా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం, వామపక్షాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నీలం సంజీవరెడ్డి , వీవీ గిరి, పీవీ నరసింహారావు, జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు, ఎన్‌టీ రామారావు లాంటి తెలుగు నేతలు గతంలో జాతీయ స్థాయి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రస్తుతం తెలుగు నాయకులు జాతీయ రాజకీయాల్లో అంత కీలకంగా లేరన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు వ్యక్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి అవకాశం వచ్చిందని, తెలుగువారి గౌరవం పెరిగేలా అంతా ఒక తాటిపైకి వచ్చి ఆయనకు అండగా నిలవాలని కోరారు. ఎంపీలు ఆత్మప్రభోధానుసారం ఓటు వేసి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీల అధ్యక్షులు చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, వైఎస్ జగన్, కేసీఆర్, అసదుద్దీన్ ఒవైసీలను, ఇరు రాష్ట్రాలకు చెందిన చెందిన 42 మంది లోక్‌సభ, 18 మంది రాజ్యసభ సభ్యులకు వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేశారు. "జస్టిస్ సుదర్శన్‌రెడ్డి వివిధ హోదాల్లో రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేశారు. ఆయన ఏ రాజకీయ పార్టీకీ సంబంధించిన వ్యక్తి కాదు. ఆయనకు అందరూ మద్దతు ఇవ్వాలి" అని కోరారు. ఆత్మప్రభోధానుసారం తనకు ఓటేయాలంటూ దేశంలోని ఎంపీలకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రాసిన లేఖను సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర నేతలు ఆవిష్కరించారు. ఇదే కార్యక్రమంతోపాటు.. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన



'మీట్-ద-ప్రెస'లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. "నేను సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఇచ్చిన తీర్పులపై విమర్శలు చేస్తే ఎందుకు వచ్చిన బాధ అనుకుని ఈ ఎన్నికను వదిలేసి పోతాననుకున్నారు. కానీ నేను ఆ సవాలును స్వీకరించాలని నిర్ణయించుకున్నాను" అని అమిత్‌షాను ఉద్దేశించి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పులో తాను ఎక్కడైనా నక్సలిజాన్ని సమర్థించినట్లుగా ఉంటే.. శిరసు వంచుకుంటానన్నారు. సుప్రీంకోర్టు తీర్పును విరమ్మించేప్పుడు ఆ తీర్పును చదివి మాట్లాడాలన్నారు. తనకంటే ముందు.. తర్వాత 11 మంది న్యాయమూర్తులు సల్వాజుడుంపై కేసును విచారించారని తెలిపారు. మరోవైపు, ఉపరాష్ట్రపతి ఎన్నికలో తన ప్రత్యర్థి ఎక్కడ ఉన్నాడో తెలియట్లేదని, ఎక్కడా కనపడట్లేదని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. తాను కాంగ్రెస్ అభ్యర్థిని కాదని, విపక్షాల అభ్యర్థినని.. ఓటు వేసే ముందు ఎంపీలు.. ఆలోచిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబును వీలైతే కలిసి మద్దతు కోరతానని చెప్పారు. పార్లమెంట్‌తోపాటు.. మీడియాపైనా అధికార పార్టీ హుకుం చలాయిస్తోందని, లోక్‌సభలో ప్రశ్నిస్తే.. "బైఠో.. బొహుత్ హోగయా"అని హుంకరిస్తున్నారని, మీడియాను తాము చెప్పిందే రాసుకోవాలంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు ఎన్నికల సంఘం 'స్వేచ్ఛగా.. సజావుగా' వ్యవహరించేదని, నేడు అధికార పక్షానికి అనుకూలంగా మారిందని మండిపడ్డారు. బ్రిటిషకాలంలో అన్నివర్గాలకు ఓటుహక్కు ఉండేది కాదని, ఇప్పుడు ఓట్ల తొలగింపుతో లబ్ధిపొందాలనిచూస్తున్నారని మండిపడ్డారు. "అలాంటప్పుడు బ్రిటీష్ సామ్రాజ్యంలో ఉంటే ఏమిటి? స్వతంత్ర దేశంలో ఉంటే ఏంటి?" అని ప్రశ్నించారు.

# ఆ ఇద్దరి వల్లే కేసీఆర్‌కు మరక ::: కల్వకుంట్ల కవిత



హైదరాబాద్: పార్టీ అధినేత పక్కన ఉంటూ ఆయన పేరు చెప్పుకుని అనేక రకాలుగా లబ్ధి పొందిన వారు చేసిన చెత్త పనుల వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాళేశ్వరం అంశంలో కేసీఆర్‌కు అవినీతి మరక అంటడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌రావుతో పాటు కాంట్రాక్టర్ మెఘా కృష్ణారెడ్డి పాత్ర ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో మేజర్ పాత్ర ఉన్నందునే ఐదేళ్ల పాటు నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావును రెండోసారి ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ దూరంగా పెట్టారన్నారు. అమెరికా పర్యటన నుంచి సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న ఎమ్మెల్సీ కవిత.. సాయంత్రం తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

**ఇలాగైతే పార్టీ ఎలా ముందుకు పోతుంది?**

'కేసీఆర్‌కు అవినీతి మరక అంటడానికి, ఆయనపై ఆరోపణలు రావడానికి కారకులెవరో బీఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ ప్రజలు ఆలోచించుకోవాలి. కేసీఆర్ ప్రజల కోసం ఆలోచిస్తే.. వీళ్లు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై సొంత వనరులు, ఆస్తుల కోసం ఆలోచించారు. కేసీఆర్ కాలిగోటికి సరిపోని వ్యక్తి కేసీఆర్ వైపు వేలెత్తి చూపి సీబీఐ విచారణ జరుపుతా అనేందుకు కారకులు ఎవరు? హరీశ్‌రావు, సంతోష్‌రావు నా మీద వ్యక్తిగతంగా అనేక కుట్రలు చేసినా ఇన్నాళ్లూ పేరు పెట్టి విమర్శించలేదు. కానీ ఇలాంటి వారిని మోస్తూ పోతే పార్టీ ఎలా ముందుకు పోతుంది? బీఆర్ఎస్ నాయకులకు కోపం వచ్చినా చేదు నిజాన్ని జీర్ణించుకోక తప్పదు..'అని కవిత అన్నారు.

'హరీశ్, సంతోష్ వెనుక సీఎం రేవంత్ ఉంటూ వాళ్లను అన్ని విషయాల్లో కాపాడుతూ కేసీఆర్‌ను బదనాం చేస్తున్నారు. బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెడుతున్న అవినీతి అనకొండలను ఏమీ అనడం లేదు. అంతర్గతంగా వారి నడుమ ఉన్న అవగాహన బయటకు రావాలి. నన్ను.. బీజేపీ, కాంగ్రెస్, రేవంత్, బండి సంజయ్ నడిపిస్తున్నారని రేపటి నుంచి సోషల్ మీడియాలో విమర్శిస్తే ఖబడ్దార్.

నేను ఎవరో చెప్తే ఆడే తోలుబొమ్మను కాను. నాది కేసీఆర్ రక్తం. స్వతంత్రంగా నేను అనుకున్న విషయాలను చెప్తా. రాజకీయంగా నాకు జరిగే కష్టం, నష్టాన్ని భరించేందుకు సిద్ధం. మా నాన్నకు లేఖ రాసిన నాటి నుంచి నాకు నరకం చూపిస్తూ సోషల్ మీడియాలో ఇష్టం ఉన్నట్లు రాయిస్తున్నారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ అంటే కడుపు రగులుతోంది. అభివృద్ధి విషయంలో కేసీఆర్ నిజాం బాటలోనే నడుస్తారు.

కాళేశ్వరం ప్రాజెక్టును 200 ఏళ్ల పాటు గుర్తు పెట్టుకుంటారు. అలాంటి ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తుంటే గుండె తరుక్కుపోతోంది. మా నాన్న పరువు పోతే నాకు బాధ. కానీ మీకు మాత్రం డబ్బులు కావాలి. ఇలాంటి వ్యక్తులను దూరం పెట్టాలి. బీఆర్ఎస్ నాయకులు తిట్టుకున్నా, స్థానిక ఎన్నికల్లో నష్టం జరుగుతుందని అనుకున్నా సరే. మా నాన్న మీద సీబీఐ ఎంక్వైరీ పడిన తర్వాత పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత?

**ఇష్టారీతిన మాట్లాడితే తోలు తీస్తాం**

ఎన్నికల్లో ఒకసారి ఓడిపోతారు.. మరోసారి గెలుస్తారు. ఇలాంటి దుర్మార్గుల వల్లే ఓడిపోయే పరిస్థితి వచ్చింది. డబ్బులు, టీవీలు, సోషల్ మీడియా ఉన్నాయని ఇష్టారీతిన మాట్లాడితే తోలు తీస్తాం. కేసీఆర్‌పై పీసీ ఘోష్ కమిషన్లు, సీబీఐ విచారణలు వేస్తే తెలంగాణ బంద్‌కు పార్టీ పిలుపునివ్వాలి కదా? కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే సీబీఐ విచారణకు ఆదేశించారు. నేను చెప్పిన పేర్లు ఉన్న వారితో రేవంత్‌కు అవగాహన లేకపోతే వారిపై విచారణ జరపాలి. కేసీఆర్ పేరు చెప్పుకోనిదే రేవంత్‌కు పూట గడవడం లేదు. వాస్తవానికి కేసీఆర్‌కు తెలంగాణ తప్ప.. తిండి, డబ్బు ధ్యాస ఉండదు. విచారణ నుంచి కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు.'అని కవిత పేర్కొన్నారు.

## త్వరలో 408 వక్షా గ్రామాల్లో రీసర్వే : మంత్రి పొంగులేటి



ప్రజలకు మరింత మెరుగైన పారదర్శక సేవలు అందించడానికి వీలుగా, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను అనుసందానం చేసేలా సాఫ్ట్వేర్ను రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రిజిస్ట్రేషన్లకు సర్వేమ్యాప్ను జతచేయాలని భూభారతి చట్టంలో పేర్కొనట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని భూబారతి పోర్టల్ సర్వే మ్యాప్ లింక్ చేసేలా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని సాఫ్ట్వేర్ను అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సచివాలయం లోని తన కార్యాలయం లో సోమవారం రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగం, ఎన్ఐసి అధికారులతో సమావేశు నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ బారతి పోర్టల్లో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా పోర్టల్ నిర్వహణ మరిం త సులభతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎన్ఐసి అధికారులకు సూచించారు. కొత్తగాలు భివృద్ధి చేసేసాఫ్ట్వేర్లో కోర్టు కేసుల మానిటరింగ్ సిస్టమ్ ఉండేలా చూడాలన్నారు. నక్షా లేని ఐదు గ్రామాల్లో రీసర్వే కాలికి వచ్చిందని, ఈ నేపథ్యం లోనే మిగిలిన 408 గ్రామాల్లో మరి కొద్ది రోజుల్లోనే రీసర్వేను ప్రారం భిం చబోతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. భవిష్యత్తో రాష్ట్రం లో భూవివాదాల పరి ష్కారానికి ఈ సర్వే మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు, సిసిఎల్ఎ కార్యదర్శి మండా మకరంద్ . ఎన్వెసి ఎస్బోట ప్రసాద్, విజయ్మహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి

కీల క తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ తరగతులతో పాటు ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని కోర్టు స్పష్టంచేసింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం పై వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు (9,10, ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం) చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించగా, ఆ జీవోను కొట్టివేయగా, తాజాగా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలు వరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని తమకు ఉందని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో తన వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు తమ పిల్లలు వేరే రాష్ట్రంలో (ఏపిలో) చదవాల్సి వచ్చిందని, కావున వారిని కూడా స్థానికులుగా పరిగణించాలని మెడికల్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్య ర్థుల తరపున పిటిషనర్లు వాదనలు వినిపించారు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలపై జస్టిస్ గవాయ్ పలు ప్రశ్నలు వేసారు. రాష్ట్రంలో పుట్టిన, పదో తరగతి వరకు చదివిన, తల్లిదండ్రు లు ఇక్కడే శాశ్వత నివాసం ఉన్న విద్యార్థి వేరే రాష్ట్రాల్లో ఇంటర్ చదివారన్న కారణంతో వారి ప్రవేశాలను నిరాకరించవచ్చా? జెఇఇ, నీట్ శిక్షణ నిమిత్తం రాజస్థాన్‌లోని కోటాకు దేశం నలుమూలల నుంచీ విద్యార్థులు వెళ్తుంటారు కదా? అలా వెళ్లిన వారి పరిస్థితి ఏంటి? న్యాయమూర్తి ప్రశ్నించారు. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఎఎస్ అధికారి డిప్యుటేషన్‌పై ఢిల్లీ వెళ్తే, అప్పుడు ఆయన కుమారుడు ఢిల్లీలో ఇంటర్ చదివాడని పక్కన పెడతారా? స్థానికత నిబంధన గురించి తెలియని విద్యార్థులు వేరే రాష్ట్రంలో చదువుకోవడానికి వెళితే అక్కడా, ఇక్కడా స్థానికులు కాకుండా పోయే ప్రమాదం ఉంది కదా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని దాంతో వారి పిల్లల కు ఈ జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. రాష్ట్రప్రభుత్వ వాదనతో ఏకీభవించిన సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గత ఏడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ఇక నుంచి ఎంబిబిఎస్, బిడిఎస్ యూజి కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలు కానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇవ్వడం పట్ల ప్రైవేటు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము కూడా తప్పని పరిస్థితు ల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని కోరుతున్నారు. మెడికల్ అడ్మిషన్లో స్థానికత అన్న అంశంపై ఎట్టకేలకు నీట్ అభ్యర్థుల పేరెంట్స్ అసోసియేషన్ విజయం సాధించింది. మెడికల్ అడ్మిషన్లో స్థానికత కోసం తీసుకు వచ్చిన జీఓ 33ని తప్పకుండా అమలు చేయాలని నీట్ పేరెంట్స్ అసోసియేషన్ ఇటీవల సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాదులు విశ్వనాథుల రమేష్ , ఏ పద్మాచారి ద్వారా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టుకు తమ వాదనను లిఖితపూర్వకంగా అందజేసారు. ఈ క్రమంలో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు తెలంగాణలో చదవాల్సిందేనని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేస్తూ తీర్పు వెలువరించడం పట్ల నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయ ణ చారి, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ తమ పరపున వాదనలు వినిపించిన న్యాయవాదులు విశ్వనాథుల రమేష్, పద్మాచారికి అభినందనలు తెలి పారు.

## హైడ్రోజన్ బాంబు త్వరలో పేలుస్తా!: రాహుల్ గాంధీ

మరిన్ని నిజాలు బయటపెట్టిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ముఖం చూపించలేని పరిస్థితి వస్తుందని, ఆయన తలెత్తుకోలేరని చెప్పారు. సోమవారం బిహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఓట్ల చోరీని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోమని విప్లవాత్మక రాష్ట్రమైన బిహార్ యావత్ దేశానికి స్పష్టమైన సందేశం ఇచ్చిందని వెల్లడించారు. మహాత్మాగాంధీని హత్య చేసిన దుష్ట శక్తులే నేడు రాజ్యాంగాన్ని హత్య చేయడానికి కుట్రలు సాగిస్తున్నాయని మండిపడ్డారు. రాజ్యాంగం జోలికి వస్తే సహించబోమని బీజేపీని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని, ఓటు హక్కును రక్షించడానికే యాత్ర చేపట్టానని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని, ఓటు చోర్, గద్దీ ఛోడ్ అంటూ వారు ముక్తకంఠంతో నినదించారని అన్నారు. రాహుల్ గాంధీ ఇంకా ఏం మాట్లాడారంటే... "బీజేపీ నాయకులు మాకు నల్లజెండాలు చూపించారు. వారు ఒక విషయం తెలుసుకోవాలి. ఓట్లచోరీపై మహాదేవపురలో అణుబాంబు ప్రయోగించా. త్వరలో హైడ్రోజన్ బాంబు రాబోతోంది. అందుకోసం బీజేపీ నేతలు సిద్ధంగా ఉండాలి. ఓట్ల దొంగతనంపై బీజేపీ అసలు రంగు ఏమిటో ప్రజలకు తెలిసిపోతుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి దక్కాల్సిన విజయాన్ని బీజేపీ కూటమి దొంగిలించింది. ఇది వంద శాతం నిజం. బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ఓట్ల చోరీకి పాల్పడ్డాయి. బిహార్ యువతకు చెప్పదల్చుకున్నది ఏమిటంటే.. ఓటు చోరీ అంటే హక్కుల చోరీ, రిజర్వేషన్ల చోరీ, ప్రజాస్వామ్యం చోరీ, ఉద్యోగాలు-ఉపాధి అవకాశాల చోరీ, విద్య చోరీ, భవిష్యత్తు చోరీ. కేవలం ఓటునే కాకుండా మీ రేషన్ కార్డును, భూమిని సైతం లాక్కొని అదానీకి, అంబానీకి కట్టబెట్టాలని చూస్తున్నారు"

## కాళేశ్వరం ప్రాజెక్టును మూసేసే కుట్ర



హైదరాబాద్: కాళేశ్వరం విచారణ సాకుతో తెలంగాణ అస్తిత్వంపై దాడి చేసేందుకు చంద్రబాబు, మోదీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదని.. కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి గోదావరి జలాలను ఆంధ్రాకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని ధ్వజమెత్తారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎసలను లేకుండా చేసి రాష్ట్రంలో తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మోదీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన రేవంత్‌రెడ్డి.. తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి రైతుల నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీ, ఐటీలను మోదీ జేబు సంస్థలుగా విమర్శించిన రేవంత్.. 48గంటల్లోనే ఎందుకు మాటమార్చారో చెప్పాలని డిమాండ్‌చేశారు. ఓ వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. రేవంత్ మాత్రం మోదీ ప్రాపకం కోసం వాటిని ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. రేవంత్ మీద ఈగ వాలకుండా ప్రధాని మోదీ కాపాడుతున్నారని విమర్శించారు. రాహుల్‌గాంధీకి చేదుగా అనిపించిన సీబీఐ..రేవంత్‌కు ముద్దొస్తుందా..? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కోరగానే.. అంగీకరించడం ఆ రెండు పార్టీల అక్రమ సంబంధానికి సాక్ష్యమని అన్నారు. కేసీఆర్ మీద విష ప్రచారం చేయాలన్న దుర్మార్గ, రాక్షసఆలోచనతో రేవంత్ ఉన్నారని విరుచుకుపడ్డారు. సీబీఐకేకాదు, ఏ ఏజెన్సీకి కాళేశ్వరం విచారణ అప్పజెప్పినా బీఆర్ఎస్ భయపడదన్నారు. "రాహుల్ గాంధీ.. సీబీఐ అంటే బీజేపీ 'ప్రతిపక్షాల నిర్మూలన సెల్'అని అన్నారు కదా?మరి మీ సీఎం ఏం చేస్తున్నారో మీకు తెలుసా?" అని కేటీఆర్ ఎక్స్‌లో ప్రశ్నించారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్‌పై ఆదివారం జరిగిన చర్చలో తమ నేత హరీశ్ రావు అద్భుతంగా బదులిచ్చారని కేటీఆర్ ప్రశంసించారు. కేసీఆర్ శిష్యుడిగా హరీశ్ చేసిన ప్రసంగంతో.. నీటి పారుదల శాఖ గురించి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు అయిష్టంగానైనా ఎంతో కొంత నేర్చుకుని ఉంటారని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇది తమ డైనమిక్ లీడర్ హరీశ్‌రావు ఇచ్చిన మాస్టర్ క్లాస్ అని కొనియాడారు.

## ఉమ్మడిగా ముందుకెళ్దాం

తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకొనే దిశగా చర్చలు జరిగాయి. పుతిన్‌తో సమావేశం అనంతరం మోదీ మాట్లాడారు. ఈ ఏడాది డిసెంబర్‌లో పుతిన్ ఇండియాలో పర్యటించబోతున్నారని, ఆయనకు స్వాగతం పలకడానికి 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని చెప్పారు. భారత్, రష్యా మధ్యనున్న ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రాధాన్యతకు ఇది నిదర్శనమని చెప్పారు. భారత్%-%రష్యా బంధం కేవలం ఇరుదేశాల ప్రజలకే కాకుండా మొత్తం ప్రపంచానికి కూడా కీలకమేనని వివరించారు. ఉక్రెయిన్‌లో శాంతి సాధన కోసం ఇటీవల జరిగిన ప్రయత్నాలను మోదీ స్వాగతించారు. ఉక్రెయిన్‌లో ఘర్షణకు సాధ్యమైనంత త్వరగా తెరపడాలని ఆకాంక్షించారు. ఇందుకోసం భాగస్వామ్య పక్షాలన్నీ కలిసి నిర్మాణాత్మక చర్యలు ప్రారంభించాలన్నారు. అక్కడ యుద్ధం ముగిసి, శాశ్వత శాంతి నెలకొనాలన్నది మొత్తం మానవాళి కోరిక అని ఉద్ఘాటించారు. పుతిన్‌తో భేటీ అనంతరం మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. కారులో పుతిన్‌తో కలిసి ప్రయాణిస్తున్న ఫొటోను షేర్ చేశారు. రష్యా అధ్యక్షుడితో అద్భుతమైన చర్చ జరిగిందని పేర్కొన్నారు. కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించామని తెలిపారు. ఉక్రెయిన్ ఘర్షణకు శాంతియుత పరిష్కారం సహా ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నామని వివరించారు.

## బిజెపిలోకి వకుళాభరణం కృష్ణమోహన్

హైదరాబాద్: బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ సోమవారం బిజెపిలో చేరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆయనకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు కె. లక్ష్మణ్, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, పాయల్ శంకర్, రామారావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ డాక్టర్ వకుళాభరణం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో రెండు సార్లు బిసి కమిషన్ సభ్యుడిగా, తెలంగాణ రాష్ట్రంలో తొలి బిసి సభ్యునిగా, అనంతరం బిసి కమిషన్ చైర్మన్‌గా సేవలందించారని చెప్పారు. వకుళాభరణం మాట్లాడుతూ బిసిలకు నిజమైన న్యాయం బిజెపితోనే సాధ్యమని అన్నారు. బిసి రిజర్వేష్నలలో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలన్న కుట్రను బిజెపి ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు. బిజెపిలో చేరడం వల్ల ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తుందనే విశ్వాసం ఉందన్నారు. బిసిల వాటాను కాపాడుకోవడం, కులగణన ఆధారంగా రిజర్వేషన్ల పెంపు అవసరమని డాక్టర్ వకుళాభరణం అన్నారు.

ప్రజాజ్వాల

3

మంగళవారం 02 సెప్టెంబర్ 2025

# సంపాదకీయం

## బైరాగి సంశయ పథం

“నాకు తెలుసు నాకు తెలుసు ప్రళయవేదనా పంకిల ప్రపంచ పథం మధ్య ప్రేమలు పొసగవనీఈ బండరాళ్లపైన ఏ మొక్కలూ ఎదగవనీ మనమంతా చీకటిలో ఆకటితో పోరాడే అస్వతంత్ర సైనికులమనీ...” అంటూ అసమ జీవితాలను కవిత్వంగా మలచినవాడు ఆలూరి బైరాగి. ఆయనకు ఇది శతజయంతి సంవత్సరం. వెంకట్రాయుడు సరస్వతమ్మ దంపతులకు 1925 సెప్టెంబర్ 5న తెనాలి దగ్గర ఐతానగరంలో జన్మించాడు బైరాగి. పాఠశాలకు వెళ్లి చదువుకున్నది రెండవ తరగతి వరకు మాత్రమే. తండ్రి దేశభక్తుడు అవడంతో బైరాగిని హిందీ చదువుకోమని ప్రోత్సహించాడు. ఎలమంచిలి వెంకటప్పయ్య స్థాపించిన హిందీ పాఠశాలలో చదువుకుంటూ తరువాత హిందీలో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఉత్తరభారతం వెళ్ళాడు బైరాగి. హిందీ భాషా సాహిత్యాలను చదువుకుంటున్న ప్రాథమిక దశలోనే హిందీలో కవిత్వం రాయడం ప్రారంభించాడు. బిహార్ లోని ముజఫర్ పూర్‌లో జరిగిన కవి సమ్మేళనంలో 15వ కేటనే పాల్గొని హిందీ సాహిత్య ప్రముఖులతో ప్రశంసలు అందుకున్నాడు. తొలినాళ్లలో రాసిన హిందీ కవితలు అన్నింటిని కలిపి ‘పలాయన్’ పేరుతో కవితా సంపుటిని ప్రచురించాడు. తెనాలి తిరిగి వచ్చిన బైరాగి గుంటూరుకు సమీపంలోని పత్తిపాడులో హిందీ ఉపాధ్యాయుడుగా చేరాడు. 1942లో స్వాతంత్ర్యం కోసం గాంధీజీ పిలుపుమేరకు జరుగుతున్న క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. ఆ తరువాత ఎం.ఎన్. రాయ్ రాడికల్ హ్యూమనిజం ప్రభావానికి లోనై రాడికల్ డెమోక్రటిక్ పార్టీలో కొంతకాలం పనిచేశాడు.

తెలుగులో పిల్లల మాసపత్రికగా అత్యంత ఆదరణ పొందిన ‘చందమామ’ను హిందీలో కూడా ప్రచురించాలని నిర్వాహకులు అనుకున్నప్పుడు, వారిలో ఒకరైన ఆలూరి చక్రపాణి తన అన్న కుమారుడైన బైరాగిని ఆ పత్రికకు సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించడానికి ఆహ్వానించాడు. అలా బైరాగి హిందీ ‘చందమామ’కు తొలి సంపాదకుడయ్యాడు. అయితే తొలి నుంచి ఎటువంటి కట్టుబాట్లకు నియమ నిబంధనలకు లొంగి ఉండే అలవాటు లేని కారణాన, ఆ పత్రికలో ఎక్కువ కాలం కొనసాగ లేకపోయాడు. నెల పొడవునా చేయాల్సిన పనిని వారం రోజుల్లో ముగించి తనకి ఇష్టమైనవి చదువుకుంటూ గడపడం బైరాగి బాబాయి చక్రపాణికి నచ్చలేదు. దానితో చందమామకు రాజీనామా చేసి తిరిగి తెనాలి చేరుకున్నాడు. ‘చందమామ’లో పనిచేసిన కాలంలో బాలల కోసం అనేక రచనలు చేశాడు. పిల్లల గేయాలు రాసేటప్పుడు బైరాగి భాష సులభగ్రాహ్యంగా, అలతి అలతి పదాలతో ఉండడం గమనార్హం: “చీకటి పడింది తల్లి దీపం చూపవేలనే/ మాకై దీపం చూపవేలనే/ ఆటపాటల ప్రొద్దు బుచ్చినవి/ పిట్టలు గూటికి తిరిగి వచ్చినవి/ రెక్కలార్చి పవలెల్ల నొచ్చినవి/ సంజమసక నిన్ను దరియ వచ్చితిమి కోపమేలనే/ మాకై దీపం చూపవేలనే/ పాపపుణ్యములు పరిచిన బాటలు/ కూడని వేడుక కూడిన చోటుల/ పయనించాం మా పసి చెలగాటాల/ మలిన దేహులము చల్లని చేతులు చూపవేలనే” ఇలా ఉంటుంది ఆ శైలి.

జీవించి ఉన్నంతకాలం బైరాగి కవితా లోకానికి దూరంగానే ఉండిపోయాడు. దానికి ప్రధాన కారణం ఆయన కవిత్వంలో చూపిన స్వతంత్ర, స్వేచ్ఛాతత్వం. ఆయనది ఏ ఇజానికీ లొంగని నవ్య మానవతా దృక్పథం అనుకోవచ్చు. పత్తిపాడులో పని చేస్తున్నప్పుడూ, అంతకంటే ముందు కాలం లోనూ రాసిన కవితలు అన్నింటినీ ‘చీకటి నీడలు’ పేరుతో కవితా సంపుటిగా తెచ్చాడు. బైరాగి కవిత్వం ఆధునిక నవ్య కవిత వాదాన్ని ముందుకు తెచ్చింది. శ్రీశ్రీ అభ్యుదయ కవితా జ్వాలలు, కృష్ణశాస్త్రి భావ కవితా వీచికలకు భిన్నంగా బైరాగి తనదైన కవిత్వాన్ని పాఠక లోకానికి అందజేశారు. అప్పటికే ఉగాది, దీపావళి లాంటి పండుగలకు సందర్భోచిత కవిత్వం రాయడం కవులకు పరిపాటి అయింది.

అయితే బైరాగి కొత్త ధోరణితో దీపావళి కవితను రాశారు: “దీపావళి ఉత్సవమండి/ దీపావళి చేద్దాం రండి/ ఆకాశం మండిద్దామా/ పాతాళం తగలేద్దామా/ దీపావళి చేద్దామా/ నరకాసురు డెందుకు ప్రపంచ/ నరకాన్నే మసి చేద్దామా/ కాటుకలా నల్లని చీకటి/ జ్యోతుల బంధించిన వాకిటి/ తలుపులు పగలేద్దామా” ఇలా ఇక్కడ దీపావళి ఏ ఆనందాల కోసం జరుపుకుంటున్నామో అవి అందరివీ కాదనీ, ప్రపంచమంతా ఇంకా నరక కూపం లోనే ఉందనీ, ఆ నరకాన్ని మసి చేసే దీపావళిని జరుపుకుందామనీ ఇక్కడ పిలుపు ఇస్తున్నాడు. బైరాగి ‘నూతిలో గొంతుకలు’ ఒక సంశయాత్మక కావ్యం. దీనిలో మానవుడు “ఏది త్రోవ?” అని అడుగుతాడు.

-ఎడిటర్

## ఇండియన్లకు వ్యతిరేకంగా ఆస్ట్రేలియాలో ఆందోళన



విదేశాల నుంచి వచ్చిన వలసదార్లు, ప్రధానంగా భారతీయులకు వ్యతిరేకంగా ఆదివారం ఆస్ట్రేలియాలోని పలు నగరాల్లో ప్రదర్శనలు జరిగాయి. ఒక ప్రణాళిక ప్రకారం మార్చ్ ఫర్ ఆస్ట్రేలియా పేరుతో ఈ ప్రదర్శనలను.. విదేశాల నుంచి వచ్చిన వలసదార్లు, ప్రధానంగా భారతీయులకు వ్యతిరేకంగా ఆదివారం ఆస్ట్రేలియాలోని పలు నగరాల్లో ప్రదర్శనలు జరిగాయి.

ఒక ప్రణాళిక ప్రకారం ‘మార్చ్ ఫర్ ఆస్ట్రేలియా’ పేరుతో ఈ ప్రదర్శనలను నిర్వహించారు. భారతీయుల వలసలు దేశ సంస్కృతికి ముప్పు కలిగిస్తున్నాయని నిర్వాహకులు ఆరోపించారు. ఇది ‘కొత్త సంస్కృతి స్థాపన’కు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. 100 ఏళ్లలో వచ్చిన గ్రీకులు, ఇటాలి యన్ల కన్నా అయిదేళ్లలో వచ్చిన భారతీయుల సంఖ్యే అధికంగా ఉందని విమర్శించారు. వలసదార్ల కారణంగా ఇళ్ల కొరత ఏర్పడిందని, ఉద్యోగ భద్రత తగ్గిందని, జీవన ప్రమాణాలు, పర్యావరణం, జాతీయ గుర్తింపునకు ముప్పు ఏర్పడిందన్నారు.

## వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ సీట్లలో అక్రమ దందా...

### -బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె విజయరావు

హైదరాబాద్, ప్రజాజ్వాల:

తెలంగాణ విద్యార్థులకు తెలంగాణ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లో ఉత్తమ ర్యాంకు, ఇంటర్మీడియట్లో 97% పర్సంటేజ్ సాధించిన కూడా వీఎన్ఆర్ కాలేజీలో బి–కేటగిరి, ఎన్ఆర్ఐ సీటు రావడం లేదు. గవర్నమెంట్ ప్రకారం బి–కేటగిరిని సీట్లు మెరిట్ ప్రకారం నింపుకోవాల్సిన కళాశాలలు అక్రమంగా ఎలాంటి మెరిట్ లేకుండా, డబ్బుకు ఆశపడి విఎన్ఆర్ లో కోట్లు కొల్లగొడుతున్నారు. ఒక్క సిఎస్ఈ–సీటుకు 25 లక్షల పైగా తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారని దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె విజయరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె విజయరావు మాట్లాడుతూ.. దీనివల్ల పేద విద్యార్థులు ఈ కళాశాలలో చదువుకునే అవకాశం ఉన్నప్పటికీ కూడా ఆంధ్ర బడా బాబుల డబ్బుతో పోటీ పడలేక సీటు పొందలేకపోతున్నారు ఈ కళాశాలలలో. సాధించుకున్న తెలంగాణలో కూడా తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. దీనికి ప్రధాన సూత్రం దారులు చెన్నకేశవులు (డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్) ప్రిన్సిపాల్ సిడి నాయుడు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన బి కెటగిరి ఈ సీట్లను అక్రమంగా ఆంధ్ర ప్రాంతం ఇతర రాష్ట్రాల వారికి అమ్ముకుంటున్నారు. దీని వల్ల తెలంగాణ పేద విద్యార్థులకు చాలా నష్టం జరుగుతుంది. విద్యార్థి సంఘాలు నిరసన తెలుపుతున్న కూడా, విఎన్ఆర్ యాజమాన్యం కానీ, తెలంగాణ స్టేట్ హెయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ కానీ, ప్రభుత్వం కానీ స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కనీసం మెరిట్ లిస్టు కూడా డిస్ప్లే చేయకుండా అక్రమంగా వీఎన్నార్ లో అడ్మిషన్ జరుగుతుంది. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం హెయ్యర్ ఎడ్యుకేషన్ వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను అన్నారు. గతంలో కూడా ఈ చెన్నకేశవులు అనేటువంటి వ్యక్తి సిబిఐటిలో తెలంగాణ విద్యార్థులకు ఆ కళాశాల అడ్మిషన్ రాకుండా చేసి ఆ సీట్లను అక్రమంగా ఎక్కువ డబ్బులకు ఆంధ్ర ఇతర రాష్ట్రాల వాళ్లకు అమ్ముకున్నటువంటి చరిత్ర అతని కొన్నది. సిబిఐటిలో సుమారు ఏడు కోట్ల స్కామ్ చేశాడని ఆరోపించారు.

అట్లాంటి వ్యక్తిని చైర్మన్ సురేష్ బాబు ఏరి కోరి తెచ్చుకొని వీఎన్నార్ కళాశాలలో డీన్, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్గా నియమించుకొని మరొకసారి అక్రమ దందాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. ప్రస్తుత ట్రస్టు పేరుతో కోట్ల రూపాయలను పక్కదారి పట్టిస్తున్న వీఎన్నార్పై ప్రభుత్వం స్వచ్ఛందంగా విజిలెన్స్ అండ్ సిబిఐ ఎంక్వైరీ చేయాలిగా డిమాండ్ చేస్తున్నామని, మెరిట్ కలిగిన తెలంగాణ పేద విద్యార్థులందరికీ న్యాయం చేయాల్సిందిగా వారి తరఫున కోరుతున్నాను అన్నారు.



కె. విజయ్ రావు,వైస్ -ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్.



## అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల ఆమోదం బీసీల విజయం

### -తెల్ల హరికృష్ణ

హైదరాబాద్,ప్రజాజ్వాల:

దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించినా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జర్నలిస్టు హరికృష్ణ మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలిసారిగా పార్టీలకు అతీతంగా 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆర్డినెన్స్ శాసనసభలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాము. అలాగే కేంద్రంలో బిల్లు ఆమోదించే వరకు ఏ పార్టీలు కూడా రాజకీయాలు చేయొద్దని బీసీలకు మద్దతుగా అన్ని పార్టీలు నిలవాలన్నారు. 42శాతం బీసీ బిల్లుకు ఆమోదం తెలిపినటువంటి టిఆర్ఎస్ పార్టీకి, బిజెపి పార్టీకి, సిపిఐ పార్టీకి, ఎంఐఎం పార్టీ అందరికీ బీసీల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ అన్నారు.




ఆఫ్ఘనిస్తాన్ హోమ్ శాఖ అధికారిక ప్రకటన ప్రకారం మృతుల సంఖ్య 622కు చేరినట్లు రాయిటర్స్ పేర్కొంది. మరో 400 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారితో అక్కడి ఆస్పత్రులు నిండిపోయాయి.ఆఫ్ఘనిస్తాన్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. భారీ భూప్రకంపనల కారణంగా వందలాది మంది మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున ఉత్తర ఆఫ్ఘనిస్తాన్‌లో భూప్రకంపనలు వచ్చాయి. రిక్టార్ స్కేలుపై భూప్రకంపనల తీవ్రత 6.3గా నమోదైంది. తాజా సమాచారం ప్రకారం.. ఇప్పటి వరకు 600 మందికిపైగా చనిపోయినట్లు తెలుస్తోంది. మరో 400 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారితో అక్కడి ఆస్పత్రులు నిండిపోయాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు ఊపందుకున్నాయి.ఆరోగ్య శాఖ అధికార ప్రతినిధి షరాఫత్ జమాన్ మాట్లాడుతూ.. ‘చాలా ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయారు. భూప్రకంపనలు సంభవించిన ప్రదేశాన్ని చేరుకోవటం చాలా కష్టమైన పనిగా మారింది. అయినప్పటికీ సహాయక బృందాలు అక్కడే ఉండి చురుగ్గా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి’ అని అన్నారు. ఆఫ్ఘనిస్తాన్ హోమ్ శాఖ అధికారిక ప్రకటన ప్రకారం మృతుల సంఖ్య 622కు చేరినట్లు రాయిటర్స్ పేర్కొంది. కాగా, ఆఫ్ఘనిస్తాన్‌లో వచ్చిన భూ ప్రకంపనల ధాటికి పాకిస్తాన్‌తోపాటు ఉత్తర భారతదేశంలోనూ ప్రకంపనలు సంభవించాయి. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో ప్రకంపనలు వచ్చాయి. భవనాలు కంపించటంతో జనం భయంతో వీధుల్లోకి పరుగులు పెట్టారు. 2023లో ఆఫ్ఘనిస్తాన్‌లో ఇంతకు మించిన ఘోర విషాదం చోటుచే సుకుంది. భారీ భూప్రకంపనలు వచ్చాయి. రిక్టార్ స్కేలుపై భూప్రకంపనల తీవ్రత 6.3గా నమోదైంది. ఆ సమయంలో తాలిబన్ రిపోర్టు ప్రకారం.. 4 వేల మంది దాకా ప్రాణాలు కోల్పోయారు. యునైటెడ్ నేషన్స్ లెక్కల ప్రకారం కనీసం 1,500 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆఫ్ఘనిస్తాన్ భూ ప్రకంపనలకు అడ్డాగా మారిపోయింది. మరీ ముఖ్యంగా హిందూ ఖుష్ పర్వతాల పరిధిలో ఎక్కువగా భూప్రకంపనలు వస్తున్నాయి.




ప్రధాని మోదీ ట్విటర్‌లో పంచుకున్నారు. ‘ఎస్‌సీఓ సదస్సు వేదిక వద్ద ప్రొసీడింగ్ పూర్తయిన తర్వాత అధ్యక్షుడు పుతిన్, నేను కలిసి ఒకే కారులో ద్వైపాక్షిక భేటీ వేదికకు చేరుకున్నాం. ఇద్దరి మధ్య ఎప్పుడూ చాలా లోతైన చర్చలు ఉంటాయి’ అని మోదీ తెలిపారు. ఇద్దరూ కారులో ప్రయాణిస్తున్న ఫోటోను కూడా ఆయన షేర్ చేశారు. కాగా, ఎస్‌సీఓ కాన్ఫరెన్స్ వేదిక నుంచి ద్వైపాక్షిక సమావేశం జరుగనున్న రిట్జ్–కార్లటన్ హోటల్ వరకూ మోదీతో కలిసి ప్రయాణించాలని అధ్యక్షుడు పుతిన్ అనుకున్నారని, మోదీ కోసం 10 నిమిషాల పాటు వేచి చేశారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ‘ఇద్దరు నేతలు కారులో ప్రయాణిస్తూ వివిధ అంశాలను ముచ్చటించుకున్నారు. ద్వైపాక్షిక సమావేశ వేదికకు చేరుకున్న తర్వాత కూడా ఇరువురూ మరో 45 నిమిషాలు కారులోనే సంభాషించుకున్నారు. ఆ తర్వాత ద్వైపాక్షిక భేటీ గంటకు పైగా జరిగింది’ అని ఆ వర్గాలు వెల్లడించాయి.రష్యా నుంచి చమురు కొనుగోలుచేయడాన్ని బహిరంగంగానే అమెరికా తప్పుపట్టిన క్రమంలో మోదీ–పుతిన్ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్న దేశాల్లోనే అత్యధికంగా భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాలు విధించింది. అమెరికా ఎంత ఒత్తిడి చేసినా మాస్కో నుంచి చమురు కొనుగోలుకే భారత్ కట్టుబడింది. దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే తమ ఇంధన దిగుమతుల విధానాలు ఉంటాయని తెగేసి చెప్పింది. అమెరికా సుంకాలు సహేతుకం కాదని కూడా స్పష్టం చేసింది.

ఎస్‌సీఓ కాన్ఫరెన్స్ వేదిక నుంచి ద్వైపాక్షిక సమావేశం జరుగనున్న రిట్జ్–కార్లటన్ హోటల్ వరకూ మోదీతో కలిసి ప్రయాణించాలని అధ్యక్షుడు పుతిన్ అనుకున్నారని, మోదీ కోసం 10 నిమిషాల పాటు వేచి చేశారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. భారత్, రష్యా అధినేతల మధ్య మరోసారి స్నేహబంధం వెల్లివిరిసింది. తింజియన్ షాంఘై సహకార సదస్సు ప్రొసీడింగ్స్ ముగిసిన తర్వాత భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారంనాడు ఒకే కారులో ప్రయాణించారు. కలిసి ద్వైపాక్షిక భేటీ వద్దకు చేరుకున్నారు. ఈ విషయాన్ని

## హమాస్ సాయుధ విభాగం ప్రతినిధిని మట్టుబెట్టిన ఇజ్రాయెల్ మిలటరీ



హమాస్‌కు చెందిన టాప్ మిలటరీ నేతలతో ఉబైదా సన్నిహితంగా ఉండేవాడు. రెండు దశాబ్దాలుగా గ్రూప్ సందేశాలను తరచు వీడియోల ద్వారా చేరవేసేవాడు. హమాస్‌కు మరో గట్టిదెబ్బ తగిలింది. హమాస్ సాయుధ విభాగం ప్రతినిధి అబు ఉబైదాను ఇజ్రాయెల్ మిలటరీ గాజాలో మట్టుబెట్టినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్స్ ఆదివారంనాడు తెలిపారు. మిలటరీ, షిన్ బెట్ డొమెస్టిక్ ఇంటెలిజెన్స్ సంయుక్తంగా జరిగిన ఆపరేషన్‌లో ఉబైదాను మట్టుబెట్టినట్టు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహును ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా కథనం వెలువరించింది.దీనికి ముందు నెతన్యాహు ఆదివారం ఉదయం మాట్లాడుతూ, ఉబైదాను ఇజ్రాయెల్ మిలట్రీ శుక్రవారంనాడు టార్గెట్ చేసిందని చెప్పారు. అయితే దాడుల ఫలితం ఇంకా తెలియలేదని చెప్పారు. కాగా, పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలకు ఉబైదా చిరపరిచితుడే. హమాస్‌కు చెందిన టాప్ మిలటరీ నేతలతో ఉబైదా సన్నిహితంగా ఉండేవాడు. రెండు దశాబ్దాలుగా గ్రూప్ సందేశాలను తరచు వీడియోల ద్వారా చేరవేసేవాడు.కాగా, గాజా సిటీపై ఇజ్రాయెల్ మిలటరీ గగనతల, భూతల దాడులతో ఆదివారంనాడు పెద్దఎత్తున విరుచుకుపడింది. ఈ దాడుల్లో పలు ఇళ్లు ధ్వంసం కాగా, పలు కుటుంబాలు ఆ ప్రాంత్రాన్ని విడిచిపెట్టాయి. సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయినట్టు ఆరోగ్య అధికారులు తెలిపారు. గాజా సిటీని దిగ్బంధం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై నెతన్యాహు ఆదివారంనాడు భద్రతా క్యాబినెట్‌తో సమావేశమయ్యారు.

# విఘ్నేశ్వరుని చల్లని దీవెనలు గాజులరామారం డివిజన్ ప్రజలందరిపై ఉండాలి

**- కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి**



**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గాజులరామారం డివిజన్ పరిధిలోని.... చంద్రగిరినగర్,అంబేద్కర్ నగర్,ఉమాదేవినగర్,లెనిన్ నగర్ లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి సందర్శించి, వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు, స్థానిక నాయకులు బుచ్చిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గాజులరామారం ప్రజలందరిపై ఆ బొజ్జ గణపతి చల్లని చూపు, దీవెనలు ఉండాలని, అన్ని విఘ్నాలు తొలిగి, ప్రజలు సంతోషంగా ఉండాలని బుచ్చిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోరాజిరెడ్డి, సంతోష్ ,సతీష్ ,రాంనర్సయ్య ,రవి, దస్తగిరి,రాజు,సమ్మయ్య యాదవ్ ,గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# యూఎస్ఎలో ఘనంగా కోల రవీందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
యుఎస్ఎలో సోమవారం పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కూరగాయలు, పండ్లు, కోసి తన పుట్టినరోజు జరుపుకున్నారు. అక్కడ కూడా తెలుగువారు వచ్చి పూలు పండ్లు, కూరగాయలు, బహుమతులుగా అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ప్రజలు మన భారతదేశ సంప్రదాయాలను పాటించడం చాలా సంతోషంగా ఉందని కో ల రవీంధర్ ముదిరాజ్ తెలిపారు. ఆయన సామాజిక, పర్యావరణ, కార్యక్రమాలు చూసిన ప్రవాస భారతీయులు అభినందనలు తెలిపారు.



నాగార్జున సాగర్ లో స్నేహితుడి గణేష్ మహారాజ్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

# శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన కెయం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సుభాష్ నగర్, అయోధ్య నగర్, గార్డెన్ బస్తీలలో వినాయక మండపాల వద్ద సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు సోమవారం ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కెయం ప్రతాప్ విచ్చేసి శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజిలి కృష్ణ, బిజిలి సాంబయ్య,బాలరాజ్ చంద్రశేఖర్ రెడ్డి, బాలు, ధన్రాజ్, శ్రీనివాస్,అచ్చిబాబు, శరభయ్య కుత్బుల్లాపూర్ గార్డెన్ బస్తి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉప్పల హరి వేణుగోపాల్, సలహాదారులు ఘనబోయిన నర్సింగ్ రావు, ఉప్పల హరి, సభ్యులు సురేష్, రాజేష్, రమేశ్, అయోధ్య నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మణ్, మల్లేష్, రమేష్, భాస్కర్ గౌడ్, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీకే శ్రీ విఘ్నహార్థ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద వితరణ





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:-**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలోని 35,36,37,38 బ్లాక్ లకు సంబంధించిన గల్లీ గణేష్ మండపం వద్ద శ్రీ విఘ్నహార్థ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వారి చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏకదంతుడిని దర్శించుకొని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... నాడు బ్రిటిష్ పాలనలో మగ్గుతున్న మన భారత దేశ ప్రజలను సంఘటితపరచి,స్వాతంత్ర్య సాధన దిశగా చైతన్య పరచడం కోసం 1893,వ సంవత్సరంలో మహనీయుడు బాలగంగాధర్ తిలక్ ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చేపట్టారన్నారు. అంతకుమునుపు ఎవరి ఇళ్లల్లో వారు పూజించుకునే గణనాథుడిని, నాటి నుండి నేటి వరకు దేశ ప్రజలంతా ప్రతి ఏట ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారని కొనియాడారు. ఎప్పుడూ తమ పనుల్లో బిజీగా ఉండే ప్రజలు ఈ ఉత్సవాలలో భాగంగా అందరూ ఒకచోట చేరి భక్తిశ్రద్ధలతో వినాయకుడి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకొంటూ మన హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం ఆనవాయితీగా మారిందని, అది మనందరికీ ఎంతో గర్వకారణమని కొనియాడారు. మన ఐక్యతను చాటే విధంగా నాటినుండి నేటి వరకు యువత ముందుండి ఈ వినాయక దుర్గ నవరాత్రి ఉత్సవాలను భక్తి పారవశంతో ఘనంగా నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చందు, లడ్డు,పవన్,మహేష్, బన్నీ,రామన్, ముజీబ్, విశ్వతేజ్ (మిట్టు), దివ్యతేజ్ (కిట్టు), రోహిత్,డానియేల్, పిలిప్,ఎజికెల్, మోక్షిత్ (అక్కి), అఖిల్ (నాని), సత్యం, శ్రీధర్,తిరుపతి రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, బాన్సాద వెంకటేష్ , ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విగ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
విఘ్నేశ్వరుడి ఆశీస్సులు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రంగారెడ్డి నగర్ డివిజన్ రంగారెడ్డి నగర్, గాంధీనగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వినాయకుడి నిమజ్జనం కార్యక్రమం ముఖ్యఅతిథిగా పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఇన్ని రోజులు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక భక్తి, శ్రద్ధలతో పూజలు చేసి ఆ గణనాథుని ఆశీస్సులు పొందారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, మోటే శ్రీనివాస్ యాదవ్, రమేష్ మంజాల్కర్, యండి షాకీర్, ప్రదీప్, జి రమేష్, తోకల శ్రీను, ప్రదీప్, రామగిరి, జ్ఞానేశ్వర్ రెడ్డి, సంపత్, రాజు గౌడ్,నవీన్ రెడ్డి, అజ్జా నర్సింహా, వెంకట్ రెడ్డి, దుర్గ,దిలీప్,నవీన్, శివ, సత్యం, రఫీక్, సోహెల్, కిరణ్, మహమ్మద్ షాబుద్దీన్, యండి సాజీద్, యండి అబూబాకర్, పర్మేష్, లడ్డులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలి

**నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ**





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథులని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని వేడుకున్నారు.
అనంతరం బౌరంపేట్ లోని హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, సర్గారి భీమ్, దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య, సీనియర్ నాయకులు ధర్మా రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ జీవన్ రెడ్డి, నాయకులు బైండ్ల గోపాల్, సునీల్, మహేందర్ నాయక్, మహేష్ నాయక్, రోషన్ నాయక్, స్థానిక నాయకులు, యువకులు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక లక్ష ఒక్క రూపాయికి గణనాధుని లడ్డును దక్కించుకున్న 93వ బ్లాక్ ప్రెసిడెంట్ జయకుమార్ గుప్త



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ కేసీఆర్ నగర్ లోని 93 బ్లాక్ వినాయకుడి లడ్డు ను ఒక లక్ష ఒక్క రూపాయికి బ్లాక్ ప్రెసిడెంట్ ఎల్లకొండ జయకుమార్ గుప్త దక్కించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 93..బ్లాక్ లో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ భరత్ ఇతర ప్రముఖులు గణనాధున్నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పాండు, బాలు లు అతిధుల ను శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేలంపాటలో గణనాధుని లడ్డును ఒక లక్ష ఒక్క రూపాయికి జయకుమార్ దక్కించుకున్నారు. కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. విఘ్నేశ్వరుని కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని భరత్ తెలిపారు. గణాధిపతి ఆశీర్వాదంతో లడ్డును దక్కించుకోవడం తన అదృష్టమని లడ్డును కైవసం చేసుకున్న జయకుమార్ తెలియజేశారు. బ్లాక్ లోని ఇంటి యజమానులందరు తమ పూర్తి సహకారాలను అందిస్తున్నారని, వారి సహకారంతో 93..బ్లాక్ ను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక నేతలు, 93 బ్లాక్ ఇంటి యజమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సూరారం డివిజన్ లో అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

**-సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్**



**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
సూరారం డివిజన్ లో అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి అని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని మెట్రో వాటర్ వర్క్స్ జిఎం మాధవికి వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ సూరారం డివిజన్ కార్యదర్శి పసుల అంజయ్య మాట్లాడుతూ..
సూరారం డివిజన్ షాపూర్ నగర్ సంజయ్ గాంధీ నగర్ న్యూ షాపూర్ నగర్ కళావతి నగర్ వివిధ బస్తీలలో పాతిక సంవత్సరాల క్రితం చేసినటువంటి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా తయారై బస్తీలలో రోడ్లమీద మురుగునీరు వరదల ప్రవహిస్తుందని పాతిక సంవత్సరాల క్రితం ఉన్న జనాభా ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థ నిర్మించారని దానికి ఇప్పుడు నాలుగు రెట్లు జనాభా పెరిగి పెద్దపెద్ద అపార్ట్మెంట్లు బిల్డింగులు అయిపోయి భూగర్భ డ్రైనేజీ లైన్లు నిండిపోయి మ్యానువల్స్ నుంచి బయటికి మురుగునీరు వస్తుందని గతంలో కూడా సంబంధిత అధికారులకు సిపిఎం పార్టీ నుండి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. అప్పటి వరకే టెంపరెవరిగా డ్రైనేజీ లైన్లు మ్యానువల్స్ క్లీన్ చేసి వెళుతున్నారని మళ్లీ వారం తర్వాత ఉన్నటువంటి సమస్య పునరావృతం అవుతుందని దీనివలన బస్తీ ప్రజలు విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని రోగాల బారిన పడుతున్నారని అన్నారు.
వెంటనే సూరారం డివిజన్లో ఉన్న అన్ని బస్తీలలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి సమస్యను పరిష్కారం చేయగలరని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్తీ ప్రజలను సమీకరించి సంబంధిత అధికారుల ఆఫీసులను ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మధు, సత్యనారాయణ, నాగరాజు, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు

# గణనాథుడి కృపతో అన్నదాన మహోత్సవం

**-ఏకదంత యూత్ అసోసియేషన్ సేవలు అభినందనీయం**

**-గాజులరామారం పోచమ్మబస్తీలో ఘనంగా అన్నదాన మహోత్సవం**








**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గాజులరామారం డివిజన్ పరిధి పోచమ్మబస్తిలో సోమవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించిన ఏకదంత యూత్ అసోసియేషన్ సేవలు అభినందనీయమని గాజులరామారం డివిజన్ సీనియర్ నాయకులు పీట్ల మల్లేష్, పటేల్ గారి గోపాల్ గౌడ్, ప్రజాజ్వాల ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు సుగ్రీవుడు ముదిరాజులు ప్రశంసించారు. వారు నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొని గణనాథుడిని దర్శించుకుని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజులరామారం డివిజన్ సీనియర్ నాయకులు పీట్ల మల్లేష్, పటేల్ గారి గోపాల్ గౌడ్, ప్రజాజ్వాల ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు సుగ్రీవుడు ముదిరాజ్ హాజరై భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సేవాభావం మరింత పెరగాలని, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఘనంగా నిర్వహించారని, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారని, అన్నదానం మానవసేవలో అత్యున్నతమైనదని భావించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సహకారం పెంపొందేలా, ఈ కార్యక్రమం నిలిచిందని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏకదంత యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం శేఖర్ రెడ్డి, దాసు, వెంకట్ రెడ్డి, సింహాద్రి, మల్లేష్, శేఖర్, భరత్, జీవన్, ఉల్లాస్ రెడ్డి,అనిల్, వంశీ, సాయి నవదీప్, కార్తీక్, ఉపేందర్, శివ, జర్నలిస్టులు పెంటయ్య, పాండు ముదిరాజ్, పీట్ల శివకుమార్, యాకుబ్,గణేష్, నరేష్, జెల్ల శివ, , శివ ముదిరాజ్, సున్నం సాయి కుమార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ గణేష్ కు హెచ్ఎఎల్ హెచ్ఎడబ్ల్యూ యూనియన్ నాయకుల పూజలు





**కూకట్ పల్లి...ప్రజాజ్వాల:**
బాలానగర్ హెచ్ఎఎల్ కు చెందిన హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు సోమవారం వినాయక ఉత్సవ కమిటి ఆహ్వానం మేరకు ఖైరతాబాద్ మహా గణపతికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహక సభ్యులు వీణ యూనియన్ నాయకులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కె వేంకటాద్రి, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, కూకట్పల్లి నియోజకవర్గం ఐయన్టియుసి అధ్యక్షులు, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, చందర్ రావు నాయక్, వైస్ ప్రెసిడెంట్ కుతాడి కృష్ణా,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి జోగారావు,యస్ నాగరాజు,జాయింట్ సెక్రటరీ డి వెంకటపతి, వెంకటేష్, ఆర్గనైసింగ్ సెక్రటరీ పోలె పల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహా కవి బమ్మెర పోతన జయంతి వేడుక

**-ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే**

**-పోతన మందిరాన్ని, అభివృద్ధి పనులు పూర్తి చేయాలి**

**- బమ్మెర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జోగు గోపి**







**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
బాసరకు దీటుగా పోతన మందిరాన్ని తీర్చి దిద్ది మహాకవి బమ్మెర పోతన మందిరంలో అక్షరాభ్యాసం చేయించాలన్నది మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆలోచన అని బమ్మెర బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలోని బమ్మెర గ్రామంలో" బీఆర్ఎస్ పార్టీ "ఆధ్వర్యంలో పోతన జయంతి (భాగవత ఉద్భవ దినం) నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహా కవి పోతనకు బమ్మెర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగు గోపి నివాళులర్పించి మహా కవిని స్మరించుకున్నారు. పోతన గొప్పతనాన్ని వివరిస్తూ గత మా బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచన మేరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బమ్మెర పోతనను 7.5 కోట్లతో పోతన మందిరాన్ని మరో బాసరగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అభివృద్ధి చేశారని, పోతన జయంతి ఉత్సవాలకు పూర్తి సహకారం అందించారని తెలిపారు. మహాకవి పోతనకు గుర్తింపు కరువు అయింది రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అని, ఇప్పుడు ఉన్న ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బమ్మెర పోతన సమాధిని అలాగె గ్రామాన్ని అభివృద్ధి చేయకపోగా పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పోతన మందిరాన్ని, అభివృద్ధి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన ధర్నా కైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ పోతన జయంతి ఉత్సవ కార్యక్రమంలో యేన్నకుస య్యాకయ్య, జంపాల రాజు, దేవసాని నరేష్, శివరాత్రి సోమయ్య, దేవసాని గట్టయ్య, బొంకురి యాకయ్య, ఏనుగుతల రవి,పల్లపు ఐలయ్య , వంగాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**-నందిని ట్రేడర్స్ ప్రొప్రైటర్ రాగుల భూమయ్య పటేల్**

**-మండపం వద్ద ప్రత్యేక పూజలు అన్నదానం**



**కౌడిపల్లి, ప్రజాజ్వాల:**
మండల కేంద్రమైన కౌడిపల్లి లోని శ్రీ సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద సోమవారం గ్రామానికి చెందిన నందిని ట్రేడర్స్ ప్రొప్రైటర్ రాగుల భూమయ్య పటేల్ లావణ్య దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నందిని ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూమయ్య పటేల్ మాట్లాడుతూ.. ఆ వినాయకుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ లైఫ్ స్టీల్ ఏజీఎం నరేష్ రెడ్డి ,బీడీయం హరీష్, యస్ వో మహేష్, గోవిందుపల్లి శ్రీకాంత్ సంగమేశ్వర్ సతీష్ లక్ష్మణ్ జగన్, శివ, శ్రీకాంత్, సాయి శివకాంత్, పెద్ద ఎత్తున భక్తులు గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు



# జాతీయ తెలుగు తేజం అవార్డు- తెలుగు భాషా సేవా పురస్కారం

**అందుకున్న కవి, కళాకారుడు మాన్యపు భుజేంధర్**



**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
పల్నాడు జిల్లా నరసారావు పేట పట్టణంలో ఆదివారం తెలుగు భాషా దినోత్సవం- తెలుగు తేజం పురస్కార మహోత్సవం , వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తెలుగు భాషకు - తెలుగు సాహిత్యానికి కవులు, కళాకారులు, రచయితలు చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు తేజం అవార్డు - తెలుగు భాష సేవా పురస్కారాలను అందించి కవులను ఘనంగా సత్కరించారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన కవి, కళాకారుడు పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ కు శ్రీశ్రీ కళా వేదిక వారి నుండి ఆహ్వానం రాగా భుజేంధర్ తెలుగు తేజం అవార్డు, తెలుగు భాష సేవా పురస్కారాల సాహిత్య కార్యక్రమానికి హాజరుకాగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ సీఈ ఓ కత్తిమండ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి పార్థసారథి, శ్రీమతి ఈశ్వరీ భూషణం, జాతీయ కన్వీనర్ శ్రీమతి శాంతాబాయి, ఏపీ గ్రంథాలయ సంస్థల చైర్మన్ కోటేశ్వరరావు, నరసారావు పేట స్థానిక శాసనసభ్యులు చదలవాడ రవీంద్రబాబు, తదితర పెద్దల చేతుల మీదుగా భుజేందర్ తెలుగు తేజం అవార్డు, తెలుగు బాషా సేవా పురస్కారం ను అందుకున్నారు. గజమాల, తలపాగాతొ సన్మానించారు. తెలుగు బాషకు, తెలుగు సాహిత్యానికి కృషి చేస్తున్నందుకు ఈ అవార్డు పురస్కారం అందించినందుకు శ్రీశ్రీ కళావేదిక నిర్వాహకులకు భుజేందర్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. జనగామ జిల్లా కవులు, కళాకారులు, రచయితలు బమ్మెర గ్రామ ప్రజలు సాహితీ అభిమానులు బుజంధర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# చెరొక బ్యాగుతో ఇబ్రహీంపట్నంలో తిరుగుతున్న అక్కాతమ్ముడు.. అనుమానం వచ్చి చెక్ చేయగా..

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో పది కిలోల గంజాయిని పట్టుకున్నారు ఆధిభట్ల పోలీసులు. ఒడిశా నుంచి గంజాయి తెచ్చి ఆధిబట్ల పరిసర ప్రాంతాల్లో అమ్మడానికి యత్నిస్తున్న అక్కాతమ్ముడిని అరెస్ట్ చేశారు. 2 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాకు చెందిన జోగి, కబాసిలు మల్కాన్గిరి తాలూకా గుర్లు గ్రామం నుంచి గంజాయి తెస్తున్నట్టు గుర్తించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో పది కిలోల గంజాయిని పట్టుకున్నారు ఆధిభట్ల పోలీసులు. ఒడిశా నుంచి గంజాయి తెచ్చి ఆధిబట్ల పరిసర ప్రాంతాల్లో అమ్మడానికి యత్నిస్తున్న అక్కాతమ్ముడిని అరెస్ట్ చేశారు. 2 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాకు చెందిన జోగి, కబాసిలు మల్కాన్గిరి తాలూకా గుర్లు గ్రామం నుంచి గంజాయి తెస్తున్నట్టు గుర్తించారు. నూకరాజు అనే వ్యక్తి దగ్గర గంజాయి కొని తెలంగాణకు తరలిస్తున్నారని చెబుతున్నారు పోలీసులు. ఇబ్రహీంపట్నం మండలం బొంగుళూర్ దగ్గర 10 కిలోల గంజాయిని ఒక్కొక్కరు 5 కిలోల చొప్పున బ్యాగులో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరిని రిమాండ్కు తరలించారు.



# పాలకుర్తిలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ కు బీజేపీ పార్టీ వినతిపత్రం**



**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని భాజపా మండల శాఖ తరుపున మండల అధ్యక్షులు మారం రవికుమార్,మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సానుకూలంగా స్పందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాలకుర్తిలో అధికారులతో మాట్లాడి స్థలాన్ని సేకరించి ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తానని,ప్రభుత్వ స్థలం ఎక్కడుందో తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధించే వరకు వదిలే ప్రసక్తే లేదన్నారు స్కూల్ కోసం ఎలాంటి ఉద్యమానికైన సిద్ధంగా ఉన్నామని అన్నారు.




## 297 శాతం పెరిగిన ప్రపంచకప్ ప్రైజ్ మనీ.. విజేతకు ఎంత వస్తాయో తెలిస్తే షాకే..



మహిళల ప్రపంచ కప్ 2025 కోసం రికార్డు స్థాయిలో ప్రైజ్ మనీ ప్రకటించారు. ఐసీసీ చీఫ్ జై షా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రైజ్ మనీని ఏకంగా 297 శాతం పెంచి %వి%13.88 మిలియన్లకు పెంచారు. మహిళల ప్రపంచ కప్ 2025 సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ కోసం, ఐసీసీ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైజ్ మనీని 297 శాతం పెంచింది. ఐసీసీ చీఫ్ జై షా మహిళల ప్రపంచ కప్ బహుమతి డబ్బును 13.88 మిలియన్ డాలర్లు అంటే రూ. 122 కోట్లకు పైగా నిర్ణయించారు. ఐసీసీ చీఫ్ అయిన వెంటనే, జై షా ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని మహిళల క్రికెట్‌ను వేరే స్థాయికి తీసుకెళ్లడానికి ఈ చర్య తీసుకున్నాడు. మహిళల వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టుకు ఎంత డబ్బు వస్తుందో ఇప్పుడు మీకు తెలియజేద్దాం. ఈసారి ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే ప్రతి జట్టుపై డబ్బుల వర్షం కురవనుంది. మహిళల ప్రపంచ కప్ గెలిచిన జట్టుకు ఐసీసీ 4.48 మిలియన్ డాలర్ల బహుమతిని ప్రకటించింది. అంటే, ఈ మొత్తం భారత కరెన్సీలో దాదాపు 40 కోట్ల రూపాయలు. ఫైనల్‌లో ఓడిన జట్టు, అంటే రన్నరప్‌గా నిలిచిన జట్టుకు 2.24 మిలియన్ డాలర్లు అంటే దాదాపు 20 కోట్ల రూపాయలు బహుమతిగా లభిస్తుంది. సెమీఫైనల్స్‌కు చేరిన జట్టుకు దాదాపు 10 కోట్ల రూపాయలు అందుతాయి. గ్రూప్ దశలో మ్యాచ్ గెలిచిన జట్టుకు 34 వేల డాలర్లు. ఐదవ, ఆరవ స్థానంలో నిలిచిన జట్టుకు 6 కోట్ల రూపాయలు. ఏడవ, ఎనిమిదవ స్థానంలో నిలిచిన జట్టుకు 2.5 కోట్ల రూపాయలు అందుతాయి. ఒక జట్టు మ్యాచ్ గెలిచినా గెలవకపోయినా, ప్రతి జట్టుకు కనీసం 2 కోట్లు, 50 లక్షల రూపాయలు అందుతాయి.

## 20 బంతులు వేసేందుకు 34,000 కిలో మీటర్ల ప్రయాణం.. ఈ ప్లేయర్ మాములోడు కాదు భయ్యా



ది హండ్రెడ్ లీగ్ ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేసిన ఓవల్ ఇన్విన్సిబుల్స్ 100 బంతుల్లో 5 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే ట్రెంట్ రాకెట్స్ 100 బంతుల్లో 142 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ఓవల్ ఇన్విన్సిబుల్స్ 26 పరుగుల తేడాతో గెలిచి మూడోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపా కేవలం 20 బంతులు వేయడానికి 34,000 కి.మీ ప్రయాణించాడంటే నమ్మగలరా? అవును, జంపా ఒక మ్యాచ్ ఆడటానికి 34,000 కి.మీ ప్రయాణించాడు. అది కూడా ఆస్ట్రేలియా నుంచి ఇంగ్లాండ్ వరకు. ది హండ్రెడ్ లీగ్‌లో ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టులో భాగమైన రషీద్ ఖాన్, జాతీయ జట్టు తరపున ఆడటానికి యూఏఈకి బయలుదేరాడు.

ఇంతలో, రషీద్ ఖాన్ ఖాళీ చేసిన స్థానాన్ని భర్తీ చేయడానికి ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపాను ఎంపిక చేశారు. ఆడమ్ జంపా ఇంగ్లాండ్‌కు ప్రయాణించే ముందు, ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టు ఫైనల్ లోకి ప్రవేశించింది. దీని ప్రకారం, జంపా ఫైనల్ మ్యాచ్ కోసం ఆస్ట్రేలియా నుంచి లండన్‌కు ప్రయాణించాడు. ఆస్ట్రేలియా నుంచి లండన్‌కు దూరం 17 వేల కిలోమీటర్లు. దీని ప్రకారం, ఫైనల్ మ్యాచ్‌లో మైదానంలోకి అడుగుపెట్టిన ఆడమ్ జంపా 20 బంతులు వేసి 21 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీసుకున్నాడు. ఈ విజయంతో, జంపా ఇప్పుడు ఆస్ట్రేలియాకు తిరుగు ప్రయాణమయ్యాడు. ఆడమ్ జంపా 20 బంతులు వేయడానికి సరిగ్గా 34 వేల కిలోమీటర్లు ప్రయాణించడం ఆశ్చర్యకరం. క్రికెట్ పట్ల ఈ ఆస్ట్రేలియా స్పిన్నర్ నిబద్ధతను విస్తృతంగా ప్రశంసిస్తున్నారు. ఇప్పుడే తన వంద లీగ్‌ను పూర్తి చేసిన ఆడమ్ జంపా అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో ఆడనున్నాడు. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ది హండ్రెడ్ లీగ్ చివరి మ్యాచ్‌లో, మొదట బ్యాటింగ్ చేసిన ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టు 100 బంతుల్లో 5 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే ట్రెంట్ రాకెట్స్ జట్టు 100 బంతుల్లో 142 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో, ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టు 26 పరుగుల తేడాతో గెలిచి ది హండ్రెడ్ లీగ్ ఛాంపియన్‌గా నిలిచింది.

## ఐపీఎల్‌లో బ్యాన్.. కట్ చేస్తే.. 6 ఫోర్లు, 5 సిక్సర్లతో అయ్యర్ ఫ్రెండ్ ఊచకోత.. ఎవరంటే.?



ఈ ఆటగాడు ఐపీఎల్‌లో బ్యాన్.. కట్ చేస్తే.. ఇప్పుడు ఊచకోత కోశాడు. ఢిల్లీ, హైదరాబాద్, గుజరాత్ జట్లు ఈ ఆటగాడిని పోటీపడి మరీ ఆక్షన్‌లో సొంతం చేసుకున్నాయ్. కానీ అనివార్య కారణాల వల్ల వైదొలిగాడు. దీంతో ఐపీఎల్‌లో బ్యాన్.. ఆ వివరాలు ఇలా.. దేశవిదేశాల్లో ఎన్ని టీ20 టోర్నీలు పుట్టుకొచ్చినా.. కొందరు ఆటగాళ్లు తమ దేశానికి ప్రాతినిధ్యం వహించడానికే మొగ్గు చూపుతారు. ఆ కోవకు చెందిన ప్లేయరే ఈ ఆటగాడు. తమ దేశ టోర్నీలలో ఆడేందుకు మొగ్గు చూపి.. సిక్సర్ల వర్షంతో దుమ్ముదులిపాడు. ఐపీఎల్ కాంట్రాక్ట్ వచ్చినా కూడా దాన్ని వద్దు పొమ్మన్నాడు. కట్ చేస్తే.. దేశంలోని డొమెస్టిక్ టోర్నీలలో జోరు చూపించాడు. మరి ఆ ప్లేయర్ మరెవరో కాదు జాసన్ రాయ్. ఇంగ్లాండ్ వేదికగా జరుగుతోన్న ది హండ్రెడ్ టోర్నమెంట్ లో ఇంగ్లీష్ జట్టు మాజీ ఓపెనర్ జాసన్ రాయ్.. తన బ్యాట్‌తో జోరు చూపించాడు. పరుగుల వరద పారిస్తూ.. తాను ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్టుకు విజయాలు అందించాడు. ఈ టోర్నమెంట్ లీగ్ స్టేజిలోని ఆఖరి మ్యాచ్ లో సథరన్ బ్రేవ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సథరన్ బ్రేవ్.. 100 బంతుల్లో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఇందులో జాసన్ రాయ్ 39 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 70 పరుగులు చేశాడు. అతడితో పాటు ఫ్లూయ్ 21 బంతుల్లో 30 పరుగులు చేసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఇక లక్ష్యచేధనలో భాగంగా బరిలోకి దిగిన వెల్ష్ ఫైర్ జట్టు 163 పరుగులు మాత్రమే చేయగలిగింది. కాడ్ మోర్ ఒక్కడే టాప్ స్కోరర్ గా నిలిచాడు. 46 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సర్లతో 84 పరుగులు చేశాడు. అలాగే కేల్లవాయ్ 3 ఫోర్లతో 33 పరుగులు చేశాడు.

## రిటైర్మెంట్ తర్వాత కూడా తగ్గని స్టార్ ప్లేయర్ డిమాండ్.. త్వరలోనే ఆ లీగ్‌తో రీఎంట్రీ.. ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ



భారత క్రికెట్ దిగ్గజ ఆఫ్-స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మళ్ళీ మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్ నుంచి రిటైర్ అయిన తర్వాత, అతను ఇప్పుడు టీ20 లీగ్‌లలో కొత్త ప్రస్థానం మొదలుపెట్టనున్నాడు. అశ్విన్ యూఏఈలో జరిగే లీగ్‌లో పాల్గొనడానికి సిద్ధమవుతున్నాడు. భారత క్రికెట్ దిగ్గజ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మరోసారి మైదానంలోకి అడుగు పెట్టనున్నాడు. అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ అయిన తర్వాత అతను ఫ్రాంచైజీ టీ20 లీగ్‌లో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. డిసెంబర్ 2 నుంచి జనవరి 4 వరకు జరగనున్న యూఏఈలో జరిగే ఐఎల్‌టి20 లీగ్‌లో ఆడటానికి అశ్విన్ రెడీ అవుతున్నాడు. ఐఎల్‌టి20 నిర్వాహకులు, అశ్విన్ మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. ఈ ఏడాది, ఈ లీగ్ మొదటిసారిగా వేలం పద్ధతిని అమలు చేస్తోంది. ఆటగాళ్ల నమోదు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. పేర్లను పంపడానికి చివరి తేదీ సెప్టెంబర్ 10గా నిర్ణయించారు. ఆ తర్వాత సెప్టెంబర్ 30న దుబాయ్‌లో ఆటగాళ్ల వేలం జరగనుంది.క్రికబజ్?తో అశ్విన్ మాట్లాడుతూ.. తాను నిర్వాహకులతో చర్చిస్తున్నానని, వేలంలో పాల్గొనాలని భావిస్తున్నానని చెప్పాడు. “అవును, నేను నిర్వాహకులతో మాట్లాడుతున్నాను. నేను వేలంలో నమోదు చేసుకుంటే ఏదైనా జట్టు నన్ను కొనుగోలు చేస్తుందని ఆశిస్తున్నాను” అని అశ్విన్ అన్నాడు.ఒకవేళ అశ్విన్‌ను ఏదైనా జట్టు కొనుగోలు చేస్తే, ఈ లీగ్‌లో ఆడిన అతిపెద్ద భారతీయ క్రికెటర్‌గా అతను నిలుస్తాడు. గతంలో రాబిన్ ఉతప్ప, యూసుఫ్ పఠాన్ వంటి ఆటగాళ్లు జట్లలో సెలక్ట్ అయినప్పటికీ, వారికి అరంగేట్రం చేసే అవకాశం రాలేదు. అంబటి రాయుడు ఒక్కడే ఈ లీగ్‌లో ఆడాడు. అంబటి రాయుడు ఎంఐ ఎమిరేట్స్ తరపున ఎనిమిది మ్యాచ్‌లు ఆడాడు.

అశ్విన్ డిసెంబర్ 2024లో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మధ్యలో ఆకస్మికంగా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. టెస్ట్ క్రికెట్‌లో అతని పేరు మీద 537 వికెట్లు ఉన్నాయి. ఇది ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో ఏడవ స్థానంలో ఉంది. ఇటీవల, అతను ఐపీఎల్ కెరీర్‌కు కూడా వీడ్కోలు పలికాడు. 38 ఏళ్ల అశ్విన్ ఐదు వేర్వేరు ఫ్రాంచైజీల (చెన్నై సూపర్ కింగ్స్, రైజింగ్ పూణే సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్) తరపున మొత్తం 221 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. అశ్విన్ లక్ష్యం ఐఎల్‌టి20 లీగ్‌కు మాత్రమే పరిమితం కాదు. అతను అమెరికాలోని మేజర్ లీగ్ క్రికెట్ (%మీజ%), ఇంగ్లండ్‌లోని ద హండ్రెడ్ లీగ్‌లో కూడా ఆటగాడు లేదా కోచ్‌గా కనిపించవచ్చని సమాచారం. అందరి దృష్టి సెప్టెంబర్ 30న దుబాయ్‌లో జరిగే వేలంపై ఉంది.



## ఆసియా కప్ లేదు.. ఇక ఆ సిరీస్ కూడా డౌటే.. గాయం తర్వాత లేటెస్ట్ ఫోటో షేర్ చేసిన పంత్

టీమిండియా స్టార్ వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ ప్రస్తుతం తన గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో తన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ షేర్ చేసి, అభిమానులను బాధపెట్టాడు. తన గాయపడిన కాలికి వాకింగ్ బూట్ వేసుకున్న ఫోటోను పంత్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. ఇది చూసిన అభిమానులు పంత్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు.

భారత జట్టు స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ప్రస్తుతం తన గాయం నుంచి కోలుకునేందుకు తీవ్రంగా పోరాడుతున్నాడు. ఇటీవల పంత్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక ఫోటోను షేర్ చేశాడు. ఆ ఫోటోలో అతను గాయపడిన కాలికి ప్లాస్టిక్ బూట్ వేసుకుని కనిపించాడు. పంత్ చాలా బాధపడుతున్నట్లు ఆ ఫోటోలో కనిపించింది. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో క్రిస్ వోక్స్ వేసిన బంతి పంత్ కాలి వేలికి బలంగా తగిలింది. ఈ దెబ్బతో తీవ్రమైన నొప్పికి గురైన పంత్, సిరీస్‌లోని చివరి టెస్ట్ మ్యాచ్‌కి దూరమయ్యాడు. అతని కాలి వేలికి ఫ్రాక్చర్ అయినట్లు స్కానింగ్‌లో నిర్ధారణ అయ్యింది.ప్రస్తుతం పంత్ ఆసియా కప్ 2025 జట్టులో లేదు. అక్టోబర్‌లో వెస్టిండీస్‌తో సొంతగడ్డపై జరగబోయే టెస్ట్ సిరీస్‌లో కూడా అతను ఆడేది అనుమానమే. అభిమానులు పంత్ ఎప్పుడు తిరిగి వస్తాడో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ ఇప్పుడున్న పరిస్థితి చూస్తే పంత్ అంత త్వరగా మైదానంలోకి రావడం కష్టంగానే కనిపిస్తోంది. 2025లో ఇంగ్లండ్‌తో జరిగిన ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో రిషబ్ పంత్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. కానీ గాయం అతడి ఆటను మధ్యలోనే ఆపేసింది. కేవలం నాలుగు టెస్ట్ మ్యాచ్‌లలో ఏడు ఇన్నింగ్స్‌లలో పంత్ 479 పరుగులు చేశాడు. అతని సగటు 68.42. ఇందులో రెండు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. లీడ్స్‌లో జరిగిన సిరీస్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు (134, 118) సాధించి పంత్ అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ రికార్డుతో రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు చేసిన మొదటి వికెట్ కీపర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ఇంగ్లండ్‌లో ఒక టెస్ట్ సిరీస్‌లో ఒక భారతీయ వికెట్ కీపర్ అత్యధిక పరుగులు (అలెక్ స్టీవార్ట్ రికార్డును బద్దలు కొట్టి) సాధించాడు. ఒకే సిరీస్‌లో ఐదు సార్లు 50 కంటే ఎక్కువ స్కోర్లు సాధించిన భారత వికెట్ కీపర్‌గా కూడా పంత్ నిలిచాడు. రోహిత్ శర్మతో కలిసి టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు (88) కొట్టిన భారతీయ ఆటగాడిగా పంత్ రెండో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్‌లో ఒక విదేశీ బ్యాట్స్‌మెన్ అత్యధికంగా 24 సిక్స్‌లు కొట్టి పంత్ ఒక కొత్త రికార్డును సృష్టించాడు.

## 9 సిక్స్‌లు, 10 ఫోర్లు.. సీపీఎల్ హిస్టరీలో ఫాస్టెస్ట్ సెంచరీ.. కట్‌చేస్తే.. 3 భారీ రికార్డులు బ్రేక్



కివీస్ బ్యాట్స్‌మన్ విధ్వంసం సృష్టించాడు. కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించి, సరికొత్త చరిత్ర లిఖించాడు. ఈ క్రమంలో మరో మూడు భారీ రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. అవేంటో ఇప్పుడు చూద్దాం.. న్యూజిలాండ్‌కు చెందిన 30 ఏళ్ల బ్యాట్స్‌మన్ టిమ్ సీఫెర్ట్ సీపీఎల్ 2025లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. కరేబియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించడం ద్వారా ఈ విషయంలో ఆండ్రీ రస్సెల్ రికార్డును సమం చేశాడు. ఇప్పుడు వీరిద్దరూ సీపీఎల్‌లో 40 బంతుల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రికార్డును కలిగి ఉన్నారు. ఆగస్టు 31న ఆంటిగ్వా వర్సెస్ బార్బుడా ఫాల్కన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆండ్రీ రస్సెల్ అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును టిమ్ సీఫెర్ట్ సమం చేశాడు. ఈ మ్యాచ్‌లో సెయింట్ లూసియా కింగ్స్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. 205 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సీఫెర్ట్ తన సెంచరీని సాధించాడు. అతని జట్టును గెలిపించడమే కాకుండా 3 భారీ రికార్డులను కూడా బద్దలు కొట్టాడు. కింగ్స్ విజయానికి స్క్రిప్ట్‌ను ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ రాశాడు. అతను 53 బంతుల్లో 125 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. సీఫెర్ట్ బలంతో కింగ్స్ 13 బంతుల ముందుగానే మ్యాచ్‌ను ముగించింది. ఫాల్కన్స్ నాలుగు వికెట్లకు 204 పరుగులు చేసింది. ఆ జట్టు తరపున షకీబ్ అల్ హసన్ (61), ఆమిర్ జాంగూ (56) హాఫ్ సెంచరీలు సాధించారు. ఫాల్కన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సీఫెర్ట్ 40 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేశాడు. ఇది ఈ టోర్నమెంట్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ. 2018లో ఆండ్రీ రస్సెల్ కూడా 40 బంతుల్లోనే సీపీఎల్ సెంచరీ చేశాడు. సీఫెర్ట్ 125 పరుగులు చేయడం ఈ సీజన్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు. ఇది మొత్తం సీపీఎల్ చరిత్రలో రెండవ స్థానంలో ఉంది. అతని ముందు 2019లో గయానా అమెజాన్ వారియర్స్ తరపున ఆడుతున్నప్పుడు 132 పరుగులు చేసిన బ్రెండన్ కింగ్ ఉన్నాడు. సీఫెర్ట్ రస్సెల్ 121 పరుగుల అజేయ ఇన్నింగ్స్‌ను అధిగమించాడు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, న్యూజిలాండ్ ఆటగాడు సీఫెర్ట్ కింగ్స్ ఇన్నింగ్స్‌లోని మొదటి చట్టబద్ధమైన బంతికే సిక్స్ కొట్టాడు. ఆ తర్వాత కూడా, అతను భారీ షాట్లు ఆడాడు. పవర్‌ప్లేలో జట్టు స్కోరు ఒక వికెట్‌కు 92 పరుగులు. ఇది %జూా% చరిత్రలో మూడవ అత్యధికం. అతను జాన్సన్ చార్లెస్ (17), అకీమ్ అగస్టే (19), రోస్టన్ చేజ్ (11), టిమ్ డేవిడ్ (23) లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. 18వ ఓవర్‌లో జట్టును లక్ష్యాన్ని దాటించాడు. సీఫెర్ట్ 53 బంతులు ఆడి 10 ఫోర్లు, తొమ్మిది సిక్సర్లు కొట్టాడు. ఫాల్కన్స్ కెప్టెన్ ఇమాద్ వసీం ప్రయత్నాలు పని చేయలేదు. ఫాల్కన్స్ తరపున మెరిసిన షకీబ్-జాంగు..దీనికి ముందు, ఫాల్కన్స్ బ్యాటర్స్ 204 పరుగులు చేశారు. ఓపెనర్ జాంగు 43 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 56 పరుగులు చేయగా, బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబ్ కేవలం 26 బంతుల్లో ఐదు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. డేవిడ్ విజె వేసిన ఒక ఓవర్‌లో అతను 25 పరుగులు కూడా చేశాడు. ఫాబియన్ అలెన్ చివరి ఓవర్లలో 17 బంతుల్లో నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లతో 38 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కింగ్స్ జట్టు నుంచి, తబ్రేజ్ షంసీ 30 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టి అత్యంత విజయవంతమైన ఆటగాడిగా నిలిచాడు.

# నర్సరీ చదువుకూ విద్యారుణం..

# ఫీజుల భారానికి టాటా చెప్పేయండి..!



సాధారణంగా మన దేశంలో ప్రముఖ కళాశాలలు, విదేశాల్లోని యూనివర్సిటీల్లో చదువుల కోసం బ్యాంకులు విద్యా రుణాలు మంజూరు చేస్తాయనే విషయం అందరికీ తెలిసిందే. వీటి ద్వారా ఆయా కళాశాలల్లో యువత చదువు పూర్తి చేసుకునే వీలుంటుంది. చదువు పూర్తయ్యి ఉద్యోగం వచ్చిన తర్వాత ప్రతి నెలా వాయిదాల రూపంలో ఆ రుణాన్ని తీర్చవచ్చు. అయితే నర్సరీ నుంచి 12వ తరగతి చదువు కోసం కూడా బ్యాంకులు విద్యారుణాలను మంజూరు చేస్తాయి. ఈ విషయం మనలో చాలామందికి తెలియదు. ఆ వివరాలు, రుణం పొందే విధానాన్ని ఇప్పుడు తెలుసుకుందాం. ప్రస్తుతం పిల్లల స్కూలు ఫీజులు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక మోస్తరు పేరున్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. సామాన్యుల విషయం పక్కన పెడితే, ఎగువ మధ్య తరగతి కుటుంబాలు కూడా వీటిని భరించలేకపోతున్నాయి. ముఖ్యంగా ఢిల్లీ, ముంబై, నోయిడా, బెంగళూరుతో పాటు టైర్ 2, టైర్ 3 నగరాల్లోనూ ఈ పరిస్థితి నెలకొంది. అయితే పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తి చదువే కాబట్టి..ఎంత ఖర్చయినా తల్లిదండ్రులు భరిస్తున్నారు. ఇలాంటి సమయంలో పిల్లల చదువు కోసం బ్యాంకుల నుంచి విద్యా రుణాలు పొందే అవకాశం ఉంది. మన దేశంలో నర్సరీ నుంచి 12వ వరకూ చదువు కోసం విద్యారుణాలు అందుబాటులో ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐసీఐసీఐ, హెచ్ డీఎఫ్ సీతో పాటు కొన్ని ఆర్థిక సంస్థలు కూడా ఈ రుణాలను మంజూరు చేస్తున్నాయి. ఇవి పొందటానికి కింద తెలిపిన అర్హతలు తప్పనిసరిగా ఉండాలి. విద్యారుణం తీసుకునే విద్యార్థి లేదా అతడి తల్లిదండ్రులు తప్పనిసరిగా భారతీయ పౌరులై ఉండాలి. అయితే కొన్ని బ్యాంకులు భారతీయ పౌరసత్వ కలిగిన ప్రవాస భారతీయ (ఎన్ఆర్ఐ) విద్యార్థులకు రుణాలు ఇస్తాయి. విద్యార్థి వయసు మూడేళ్ల నుంచి 18 ఏళ్ల మధ్యలోనే ఉండాలి. అయితే కొన్ని బ్యాంకులు మాత్రం విద్యార్థికి 16 ఏళ్లు ఉండాలనే నిబంధన విధించాయి.పాఠశాలసీబీఎస్ సీ, ఐసీఎస్సీ, రాష్ట్ర బోర్డులు, అంతర్జాతీయ బోర్డులతో అనుసంధానమైన, గుర్తింపు పొందిన స్కూళ్లలోనే చదవాలి. రుణం ఇవ్వడానికి ముందే ఆ పాఠశాలల గుర్తింపును బ్యాంకులు పరిశీలిస్తాయి.సహ దరఖాస్తుదారుస్థిరమైన ఆదాయం ఉన్న తల్లిదండ్రులు, లేదా చట్టపరమైన సంరక్షకులు సహ దరఖాస్తుదారుగా వ్యవహరించాలి.ఆదాయ పరిమితిసెంట్రల్ సెక్టార్ వడ్డీ సబ్సిడీ (సీఎస్ఐఎస్) తదితర పథకాల కింద రుణాలను పొందాలనుకుంటే ఆ విద్యార్థి కుటుంబ వార్షిక ఆదాయం రూ.4.5 లక్షలకు మించకూడదు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు మాత్రం రూ.8 లక్షల పరిమితి వరకూ అంగీకరిస్తాయి.ఎన్ని లక్షల రుణమంటే..? పాఠశాల విద్య కోసం మామూలుగా రూ.4 లక్షల వరకూ రుణం మంజూరు చేస్తాయి. కొన్ని బ్యాంకులు మాత్రం రూ.10 లక్షల వరకూ ఇస్తాయి. సాధారణంగా రూ.4 లక్షల రుణానికి పూచీకత్తు అవసరం లేదు. అయితే రూ.7.50 లక్షల వరకూ ఉన్న రుణాలకు క్రెడిట్ గ్యారంటీ ఫండ్ స్కీమ్ ఫర్ ఎడ్యుకేషన్ లోన్స్ (సీజీఎఫ్ఎస్ఈఎల్) కింద భద్రత కల్పిస్తారు. బోర్డింగ్ పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల ప్రయాణ ఖర్చులకు, పుస్తకాలు, యూనిఫాం, విద్యా సామగ్రి కొనుగోలుకు, ట్యూషన్, హాస్టల్, పరీక్ష ఫీజు చెల్లింపునకు, ల్యాప్ టాప్, ఇతర ముఖ్యమైన పరికరాల కోసం విద్యా రుణాలను వినియోగించుకోవచ్చు.




## ఈక్విటీ స్కీమ్స్‌లో ఆ రెండే టాప్..

## మూడు నెలలుగా రాబడి వరద



భారతదేశంలో పెట్టుబడిదారుల ఆలోచనలు మారుతున్నాయి. ముఖ్యంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. తమ పెట్టుబడిని రిస్క్ చేసి మరీ మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లెక్సీ-క్యాప్, మల్టీ-క్యాప్ ఫండ్స్ అనేవి రెండు ప్రసిద్ధ ఈక్విటీ ఆధారిత పథకాలు పెట్టుబడిదారులకు మంచి లాభాలు ఇచ్చారు. ఈ రెండూ ఏఎంఎఫ్ఐ విడుదల చేసిన డేటా ప్రకారం గత మూడు నెలల్లో గణనీయమైన నికర రాబడిని సాధించాయి.

ఏఎంఎఫ్ఐ మే 2025 డేటా ప్రకారం మల్టీ-క్యాప్ ఫండ్స్ నికర ఇన్‌ఫ్లో రూ. 2,999.29 కోట్లుగా ఉండగా, ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్స్ రూ. 3,841.32 కోట్లుగా వచ్చాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లు భారతీయ పెట్టుబడిదారులలో ఆదరణ పొందుతూనే ఉన్నందున, ఫ్లెక్సీ-క్యాప్, మల్టీ-క్యాప్ ఫండ్ల మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం అనేది పెట్టుబడి నిర్ణయాలకు చాలా ముఖ్యం. మల్టీ-క్యాప్ ఫండ్లు సెబీ నిర్దేశించిన నిర్మాణాన్ని అనుసరిస్తాయి. అంటే లార్జ్, మిడ్, స్మాల్-క్యాప్ స్టాక్‌లకు కనీసం 25 శాతం కేటాయింపుతో పొదుపు చేస్తాయి. ఈ నియమం కంపెనీ పరిమాణాలలో క్రమశిక్షణ కలిగిన వైవిధ్యతను నిర్ధారిస్తుంది. మార్కెట్ సర్కిల్స్‌లో పనితీరును సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అయితే ఈ నిర్మాణం మార్కెట్ మార్పులకు ప్రతిస్పందించడంలో ఫండ్ మేనేజర్‌కు ప్రాముఖ్యతను కూడా పరిమితం చేస్తుంది. ఇది అస్థిర దశలలో రిస్క్-రివార్డ్ తీవ్రతను పెంచుతుంది. 65 శాతం ఆస్తులు ఈక్విటీల్లో పెట్టుబడి పెట్టబడినంత వరకు ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్లు పూర్తి సౌలభ్యాన్ని అందిస్తాయి. ఫండ్ మేనేజర్లు మార్కెట్ పరిస్థితుల ఆధారంగా కేటాయింపులను సర్దుబాటు చేయవచ్చు . తిరోగమనాల సమయంలో లార్జ్-క్యాప్‌లపై పూర్తిగా దృష్టి పెట్టడం లేదా ర్యాలీల సమయంలో మిడ్-స్మాల్-క్యాప్‌లపై దృష్టి పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ క్యాప్స్ కంటే రంగాలు తరచుగా ముఖ్యమైనవిగా ఉంటాయి. ముఖ్యంగా స్వల్ప నుంచి మధ్యకాలిక వ్యాపారులకు నగదు అనేది చాలా కీలకంగా ఉంటుంది. అయితే రాబడికి సమయంతో పాటు కేటాయింపుకు సంబంధించిన ప్రాముఖ్యత ఉంటుంది. నియమాల ఆధారిత విధానంతో స్థిరమైన, సమతుల్య వైవిధ్యాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు మల్టీ-క్యాప్ ఫండ్లు అనువైనవని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ ట్రెండ్‌ల ఆధారంగా డైనమిక్ కేటాయింపును కోరుకునే వారికి ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్లు మరింత అనుకూలంగా ఉంటాయని వివరిస్తున్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ప్రెగ్నెన్సీలో తప్పకుండా తినాల్సిన లడ్డూలు..

## రుచికరమైన, సులభమైన ఈ రెసిపీ మీకోసం..!

గర్భం ప్రతి మహిళ జీవితంలో మధురమైన దశ. ఈ సమయంలో తల్లి శరీరానికి ఎన్నో పోషకాలు అవసరం. బిడ్డ ఎదుగుదలకు కావాల్సిన శక్తిని అందించడానికి సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఇలాంటివారి కోసమే స్పెషల్ లడ్డూ రెసిపీ తీసుకొచ్చాను. ఈ లడ్డూలు రుచితో పాటు శక్తిని కూడా ఇస్తాయి. తల్లికి కావాల్సిన శక్తిని, శిశువు ఎదుగుదల కోసం అవసరమైన పోషకాలను అందిస్తాయి. లడ్డూలను ఎందుకు తీసుకోవాలంటే.. గర్భధారణ సమయంలో శరీరానికి పోషకాల అవసరం పూర్తిగా మారుతుంది. ఈ సమయంలో తల్లి తీసుకునే ప్రతి ఆహారం బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అందుకే శక్తినిచ్చే, జీర్ణక్రియకు సహాయపడే, ఆరోగ్యాన్ని బలపరిచే లడ్డూలను అలవాటుగా తినడం మంచిది. ఇవి తక్కువ సమయంలో శక్తిని అందించే చిన్న స్నాక్ లా పని చేస్తాయి. ఈ లడ్డూలకు కావాల్సిన పదార్థాలు, వాటి ఉపయోగాల గురించి తెలుసుకుందాం. ఖర్జూరాలు.. ఇవి సహజంగా తీపిగా ఉంటాయి. కాబట్టి లడ్డూలో చక్కెర అవసరం లేకుండానే రుచికరంగా తయారవుతుంది. ఇవి ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలతో శక్తినిస్తాయి. బాదం, జీడిపప్పు, నువ్వులు, అవిసె గింజలు.. వీటిలో ఉండే మంచి కొవ్వులు, విటమిన్లు, ప్రొటీన్లు శరీరానికి అవసరమైన పోషణను అందిస్తాయి. ఇవి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడతాయి.డ్రై ఫ్రూట్స్.. ఎండు ద్రాక్ష , ఆప్రికాట్లు , అంజీర్ .. వంటి డ్రై ఫ్రూట్స్ లలో విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్తహీనత రాకుండా కాపాడతాయి.గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యానికి, జీర్ణక్రియకు ఈ లడ్డూలు చాలా మంచివి. వీటిని తయారు చేయడం కూడా సులభమే. ముందుగా ఖర్జూరాలు, మీకు నచ్చిన డ్రై ఫ్రూట్స్ లను చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇవి లడ్డూకు తీపిదనాన్ని ఇస్తాయి. ఆ తర్వాత బాదం, జీడిపప్పు, అవిసె గింజలు, నువ్వులు వంటి నట్స్ సీడ్స్ ను కొద్దిగా దోరగా వేయించి మెత్తగా పొడి చేసుకోవాలి.ఇప్పుడు కట్ చేసుకున్న డ్రై ఫ్రూట్స్, వేయించిన నట్స్ పొడి అన్నీ ఒకేసారి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న లడ్డూలుగా చేసుకోవాలి. మీకు ఇష్టమైతే డ్రై ఫ్రూట్స్ నట్స్ పరిమాణాన్ని పెంచుకోవచ్చు. ఈ లడ్డూలను గాలిపోని డబ్బాలో భద్రపరుచుకుంటే.. ఆకలి అనిపించినప్పుడు ఒకటి తింటే వెంటనే శక్తి వస్తుంది.మీరు లడ్డూలు తయారు చేసేటప్పుడు.. మీకు నచ్చిన పదార్థాలను కలుపుకోవచ్చు. ఉదాహరణకు మీకు బాదం కన్నా జీడిపప్పు ఎక్కువ ఇష్టమైతే దాన్ని ఎక్కువ వేసుకోవచ్చు. అయితే గర్భధారణ సమయంలో.. ఏ పదార్థాలు మీకు సరిపోతాయో తెలుసుకోవడానికి డైటీషియన్ లేదా డాక్టర్ ను అడగడం మంచిది. లడ్డూలు ఆరోగ్యానికి మంచివి కానీ మితంగా తీసుకోవడమే ఉత్తమం. రోజుకు ఒకటి లేదా రెండు సరిపోతాయి.ఆరోగ్యకరమైన ఈ లడ్డూలు గర్భిణులకు మంచివే. అయితే మీ ఆహారంలో ఏమైనా మార్పులు చేసే ముందు డాక్టర్ సలహా తప్పకుండా తీసుకోండి.



## మిస్ క్యారేజ్ తర్వాత జుట్టు ఎక్కువగా రాలుతుందా..?

## ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా..?

మిస్ క్యారేజ్ మహిళ జీవితంలో శారీరకంగా, మానసికంగా ఎంతో బాధ కలిగించే అనుభవం. గర్భం 20 వారాలు నిండకముందే గర్భం నిలబడకపోవడం మిస్ క్యారేజ్ అంటారు. ఇది జరిగాక శరీరంలో కొన్ని కీలకమైన హార్మోన్లు హఠాత్తుగా తగ్గిపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. వాటిలో ప్రధానమైనది జుట్టు రాలడం. ఇది వెంటనే ఆగిపోవడం కష్టం.. కానీ కొన్ని సహజ పద్ధతులతో మళ్లీ జుట్టు ఆరోగ్యంగా పెరిగేలా చేయవచ్చు.మిస్ క్యారేజ్ తర్వాత జుట్టు ఎందుకు ఎక్కువగా రాలుతుందంటే.. గర్భధారణ సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్లు అధికంగా ఉత్పత్తి అవుతాయి. ఇవి గర్భాన్ని నిలబెట్టడంలోనే కాకుండా.. జుట్టు పెరుగుదలపై కూడా ప్రభావం చూపుతాయి. గర్భ సమయంలో ఉండే అధిక ఈస్ట్రోజెన్ స్థాయిలు జుట్టు పెరిగే దశను పొడిగిస్తాయి. అయితే మిస్ క్యారేజ్ తర్వాత ఇవి ఒక్కసారిగా తగ్గిపోవడం వల్ల జుట్టు అకస్మాత్తుగా రాలిపోతుంది.హార్మోన్ల మార్పు వల్ల జుట్టు రాలే ప్రక్రియను టెలోజెన్ ఎఫ్లూవియం అంటారు. ఈ పరిస్థితిలో జుట్టు పెరుగుతున్న దశ నుంచి విశ్రాంతి దశలోకి వెళ్లిపోతుంది. సాధారణంగా ఈ దశలో ఉండే జుట్టు 3 నుండి 6 నెలల తర్వాత రాలిపోతుంది. మిస్ క్యారేజ్ అనేది శరీరానికి అకస్మాత్తుగా కలిగే ఒక షాక్ లాంటిది. దీని వల్ల ఈ టెలోజెన్ ఎఫ్లూవియం సమస్య వస్తుంది. మిస్ క్యారేజ్ భావోద్వేగపరంగా తీవ్రంగా కలచివేసే సంఘటన. దీని వల్ల ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ ఉత్పత్తి ఎక్కువవుతుంది. దీని ప్రభావంతో జుట్టు పెరుగుదల మందగిస్తుంది. అలాగే ఒత్తిడితో పాటు నిద్రలేమి, తినే అలవాట్లలో లోపం కూడా జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.గర్భం ఉన్న సమయంలో శరీరానికి ఎక్కువ పోషకాలు అవసరం. మిస్ క్యారేజ్ జరిగిన తర్వాత శరీరంలోని విటమిన్లు, మినరల్స్ నిల్వలు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఐరన్, బయోటిన్, బి గ్రూప్ విటమిన్లు, విటమిన్ డి వంటి లోపం జుట్టు రాలడానికి కారణమవుతాయి.మిస్ క్యారేజ్ తర్వాత జుట్టు రాలడం ఎంతకాలం ఉంటుందంటే.. టెలోజెన్ ఎఫ్లూవియం వల్ల వచ్చే జుట్టు రాలడం సాధారణంగా



మిస్ క్యారేజ్ జరిగిన 3 నుంచి 6 నెలల తర్వాత మొదలవుతుంది. ఇది శరీరంలోని జుట్టు పెరుగుదల చక్రానికి అనుగుణంగా ఆలస్యంగా కనిపించవచ్చు. ఒకసారి జుట్టు రాలడం ప్రారంభమైతే.. అది 3 నెలల నుండి 6 నెలల వరకు కొనసాగవచ్చు. కొందరిలో ఈ కాలం ఎక్కువగా ఉండొచ్చు. ఇది పూర్తిగా వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి, ఆహారం, ఒత్తిడి స్థాయి మీద ఆధారపడి ఉంటుంది.జుట్టు రాలడం తగ్గించి, తిరిగి పెరగడానికి మార్గాలుపోషకాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలి.. జుట్టు ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను సక్రమంగా తీసుకోవడం ముఖ్యం. ప్రొటీన్లు (గుడ్లు, పప్పులు, కూరగాయలు, మాంసం), ఐరన్ (పాలకూర, కందులు, మాంసం), జింక్, బయోటిన్, విటమిన్లు  వంటివి పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలి.శరీరానికి తగినంత నీరు ఇవ్వాలి.. నిరంతరం నీరు త్రాగడం, నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు కూరగాయలు తీసుకోవడం వల్ల జుట్టు పొడిబారకుండా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయండి.. ప్రతిరోజూ ధ్యానం, నడక, యోగా, లేదా ఇష్టమైన పనుల్లో పాల్గొనడం వంటివి మీ మనశ్శాంతికి ఉపయోగపడతాయి. అవసరమైతే కుటుంబ సభ్యుల సహాయం లేదా సైకాలజిస్టుల సహాయం తీసుకోవచ్చు.జుట్టుపై హింసాత్మక చర్యలు వద్దు.. హీట్ అప్లియన్స్, కెమికల్ కలర్ లు, జుట్టు స్ట్రెయిటెనింగ్, టైట్ గా ఉండే హెయిర్ స్టైల్స్ వంటివి తాత్కాలికంగా ఆపేయండి. జుట్టు బలహీనంగా ఉన్నప్పుడు ఇవి మరింత నష్టాన్ని కలిగించవచ్చు.జుట్టును మృదువుగా వాష్ చేయడం అలవాటు చేసుకోండి.. వేడి నీటితో తల కడగడం వల్ల తల చర్మంలోని సహజ నూనె పోయి జుట్టు బలహీనమవుతుంది. గోరువెచ్చని నీటితో తల కడగాలి. తడిగా ఉన్న జుట్టును వెంటనే దువ్వకుండా.. ఆరిన తర్వాత మృదువుగా దువ్వుకోవాలి.తలకు ఆయిల్ మసాజ్ ప్రయోజనకరం.. వారానికి రెండు సార్లు కొబ్బరి నూనెతో తలకు మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది జుట్టు మూలాలను బలపరిచే సహజ మార్గం.మిస్ క్యారేజ్ తర్వాత జుట్టు రాలడం సహజమే. కానీ ఇది ఎక్కువకాలం కొనసాగితే లేదా పెరుగుదల తిరిగి రాకపోతే.. డెర్మటాలజిస్టును సంప్రదించడం మంచిది. వారు మీకు అవసరమైన చికిత్సలు, పోషకాలకు సంబంధించిన సప్లిమెంట్లు లేదా మినోక్సిడిల్ వంటి మందులు సూచించగలరు.

# సమంత స్టన్నింగ్ లుక్‌కి ఫ్యాషన్ ప్రపంచం ఫిదా!



టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత తాజాగా ఓ స్టన్నింగ్ లుక్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. పవర్ లిస్ట్ 2025 ఈవెంట్‌కు హాజరైన సందర్భంలో ఆమె ధరించిన నెట్ డిజైన్ హై స్లిట్ గౌన్ లుక్‌కి నెటిజన్లు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. బ్లాక్ కాంబినేషన్‌లో మెరిసిన ఈ డ్రెస్‌కు మ్యాచింగ్ మేకప్, స్ట్రెయిట్ హెయిర్ స్టైల్ తో తన యాటిట్యూడ్‌ను మరింతగా హైలైట్ చేసింది.ఈ ఫొటోషూట్‌లో సమంత అటిట్యూడ్, కాన్ఫిడెన్స్, స్టైల్ అన్నీ కలిపి ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి సూట్ అయ్యేలా ఉన్నాయి. ఆమె ఈ లుక్‌లో కేవలం గ్లామర్‌తోనే కాదు, తనలో ఉన్న స్ట్రాంగ్ వైబ్ ని చూపించగలిగింది. నెట్ మెష్ డిజైన్‌తో ఉన్న ఈ డ్రస్సుకు స్లిట్ కట్ ఆకర్షణీయంగా ఉండి, సామంత యొక్క బోల్డ్ లుక్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ఈ ఫొటోలు చూసిన అభిమానులు “ఈ లుక్‌తోనే మళ్లీ ట్రెండ్ లోకి వచ్చేసింది” అంటూ కామెంట్లు పెడుతున్నారు.కెరీర్ పరంగా చూస్తే... తాజాగా ఆమె ‘బంగారం’ అనే సినిమాలో నటిస్తోంది. ఇది ఆమె కామ్‌బ్యాక్ మూవీగా ట్రీట్ అవుతోంది. అంతేకాదు, ఓ ఇంటర్నేషనల్ వెబ్ సిరీస్ అయిన ‘రక్త బ్రహ్మాండ’లో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవల మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడిన సామ్ కొంతకాలం విరామం తీసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టింది. తన ఫిట్‌నెస్ ప్రయాణంలో భాగంగా వ్యాయామం, ధ్యానం, వైద్య చికిత్సలను పక్కాగా అనుసరిస్తూ, ఇప్పుడు మళ్లీ షూటింగ్‌కి సిద్ధమవుతోంది. “ఆరోగ్యం కోల్పోయినప్పుడే మన అసలు బలాన్ని గుర్తించగలం” అంటూ గతంలో చెప్పిన సామ్ ఇప్పుడు మళ్లీ తన పని పట్ల కమిట్‌మెంట్ చూపిస్తూ, అన్ని ఫ్రంట్‌లలో ముందుకు వెళ్తోంది. ఈ తాజా లుక్‌ద్వారా ఆమె ఇప్పటికీ ఫ్యాషన్ ఐకాన్‌గా నిలిచినట్టు మరోసారి ప్రూవ్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫొటోలు ఇప్పటికే లక్షల్లో లైక్స్ సంపాదించాయి. కామెంట్లలో అభిమానులు ఆమె స్టైల్, గ్లామర్, గ్రేస్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

# నేచురల్ స్టార్‌తో కమ్ములా క్లాసా? మాసా?

కుబేర సక్సెస్ తో శేఖర్ కమ్ములా పాన్ ఇండియా మార్కెట్ లోకి అడుగు పెట్టారు. ఇప్పటికే ఈ చిత్రం 100 కోట్ల క్లబ్ లో చేరింది.కుబేర సక్సెస్ తో శేఖర్ కమ్ములా పాన్ ఇండియా మార్కెట్ లోకి అడుగు పెట్టారు. ఇప్పటికే ఈ చిత్రం 100 కోట్ల క్లబ్ లో చేరింది. కుబేరతో కమ్ములా వంద కోట్ల క్లబ్లో అడుగు పెట్టారు. ఇంత వరకూ ఈయన బాక్సా ఫీస్ వద్ద సెంచరీ కొట్టలేదు.ఫిదా సినిమా 91 కోట్ల వసూళ్ల వద్ద ఆగిపోవడంతో ఆ ఫీట్ సాధ్యపడలేదు. అటుపై చేసిన చిత్రాలు ఆ రేంజ్ సక్సెస్ ని అందుకోలేదు. అయితే పాన్ ఇండియాలో కుబేంకు ఈ రేంజ్ సక్సెస్ సరిపోదు.పాన్ ఇండియా రిలీజ్ అంటే 500 కోట్ల క్లబ్ లో పడితేనే సిసలైన పాన్ ఇండియా సక్సస్ దక్కినట్లు. కానీ కుబేర అది సాధ్యమవ్వడం కష్టం. ఈ నేపథ్యంలో కమ్ములా తదుపరి చిత్రంతో ఆ రేంజ్ ని టచ్ చేసేలా ప్రణాళికను ఇప్పటి నుంచే సిద్ధం చేస్తున్నాడు. ఆయన తదుపరి సినిమా కూడా పాన్ ఇండి యాలోనే ఉంటుందని సమాచారం. అందుకే నేచురల్ స్టార్ నానిని తన హీరోగా ఎంపిక చేసుకుం టున్నట్లు వార్త లొస్తున్నాయి.నాని ఇమేజ్ కు తగ్గ స్టోరీ సిద్ధం చేయాలని కమ్ములా రెడీ అవుతున్నాడుట. అయితే ఇప్పటికే తన వద్ద స్టోరీ లైన్ ఉందని దాన్ని డెవలెప్ చేస్తే సరిపోతుందని కమ్ములా భావిస్తున్నాడుట. అందుకే ఏడాది సమ యం పడుతుందని వినిపిస్తుంది. శేఖర్ కమ్ములా స్టోరీ కోసం ఎక్కువ సమయం తీసుకుంటారు. అందుకే ఆయన 25 ఏళ్ల కెరీర్ లో కేవలం పది సినిమాలే చేయగలిగారు. కానీ అందులో చాలా సినిమాలు విజయా లు సాధించినవే.ఆయన నుంచి అట్టర్ ఫ్లాప్ సినిమా అంటూ ఇంతవరకూ లేదు. తదుపరి నానితో సినిమా అంటే భారీ ఎత్తున ఉంటుంది. కమ్ములా అంటే క్లాసిక్ చిత్రాలకు బ్రాండ్. నాని పై కూడా మాస్ ఇమేజ్ కంటే క్లాస్ ఇమేజ్ ఎక్కువగా ఉంది. కెరీర్ ఆరంభంలో క్లాసిక్ చిత్రాలతోనే మెప్పించాడు. మరి అలాంటి స్టార్ తో కమ్ములా క్లాస్ చిత్రం తీస్తాడా? మాస్ చిత్రం తీస్తాడా? అన్నది చూడాలి.





# అనుష్క ఒక్క పోస్ట్.. అటెన్షన్ వచ్చేసింది..!



ఘాటి సినిమా పూర్తి చేసిన అనుష్క ఆ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొనట్లేదన్న డిజప్పాయింట్ ఫ్యాన్స్ లో ఉంది. అనుష్క బయటకు రాకపోవడానికి ఒకటి కాదు చాలా రీజన్స్ ఉన్నాయని తెలుస్తుంది. ముఖ్యంగా సినిమా ప్రమోషన్స్ కోసం వస్తే అసలేమాత్రం సంబంధం లేని విషయాల గురించి ఆమెను ఇబ్బంది పెడుతున్నారు. అంతేకాదు సినిమాల గ్యాప్ కి రీజన్, ఆమె లుక్స్ పై కామెంట్ ఇలా ప్రతి ఒక్కటి అనుష్క కు చాలా డిస్ కంఫర్ట్ ఫీలింగ్ తెప్పిస్తాయని తెలుస్తుంది. అందుకే అనుష్క సినిమా కోసం ఎంత కష్టమైన పడతా ఎన్ని రోజులైనా షూటింగ్ చేస్తా కానీ ప్రమోషన్స్ మాత్రం నా వల్ల కాదనేస్తుంది.ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని..క్రిష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఘాటి సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని అందరు అనుకుంటున్న ఇలాంటి టైం లో అనుష్క తన సోషల్ మీడియా ద్వారా ఒక స్పెషల్ వీడియో పోస్ట్ చేసింది. ఏ.ఐ తో చేసిన ఒక వీడియో అనుష్క దాకా వెళ్లింది. ఘాటి వస్తుంది అందరు అలర్ట్ అవ్వండంటూ అనుష్క ఫ్యాన్స్ దాన్ని రూపొందించారు. ఐతే దాన్ని అనుష్క తనని మళ్లీ నవ్వేలా చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో ఆ వీడియో పోస్ట్ చేసింది.సో ఘాటి కోసం అనుష్క అలా ఒక పోస్ట్ పెట్టింది. ఐతే అనుష్క ఘాటి ప్రమోషన్స్ లో భాగంగా రానాతో ఒక ఆడియో చాట్ చేసింది. రానాతో సినిమాకు సంబందించిన విషయాలు పంచుకుంది. ఐతే వీడియో రూపంలో కాదు అది కేవలం ఆడియో ద్వారానే. ప్రస్తుతం అది కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.అనుష్క ఘాటి కోసం చాలా రిస్క్ తీసుకుని మరీ నటించిందని క్రిష్ చెబుతున్నారు. ఈ సినిమాలో విక్రం ప్రభు కూడా నటించాడు. ఇంతకీ ఘాటి కోసం అనుష్క షేర్ చేసిన %ూా×% వీడియో ఏంటో తెలుసా.. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఆ వీడియో చూసేయండి. ఘాటి సినిమాను యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేం ఎంటర్టైన్మెంట్స్ కలిసి నిర్మించారు. రాజీవ్ రెడ్డి, సాయి బాబు నిర్మించిన ఈ సినిమా ప్రమోషన్స్ అన్నిటిలో డైరెక్టర్ క్రిష్, జగపతి బాబు పాల్గొంటున్నారు. ఐతే కంటెంట్ ఉన్న సినిమా కాబట్టి అందులోనూ అనుష్క ఆఫ్టర్ లాంగ్ టైం చేస్తున్న ఫిమేల్ సెంట్రిక్ సినిమా కాబట్టి ఘాటి మీద మంచి బజ్ క్రియేట్ అయ్యింది. మరి సినిమా ఆశించిన రేంజ్ సక్సెస్ అందుకుంటుందా లేదా అన్నది చూడాలి.

# ఇటలీలో షోలే రీ-రిలీజ్ ప్రీమియర్!



టాలీవుడ్ లో మొదలైన రీ-రిలీజ్ ల ట్రెండ్ బాలీవుడ్ ని కూడా తాకిన సంగతి తెలిసిందే. ఈ మధ్య కాలంలో ఓల్డ్ క్లాసిక్ చిత్రాలు అక్కడా రిలీజ్ అయి మంచి ఫలితాలు సాధిస్తున్నాయి. కొత్త సినిమాలు రిలీజ్ కు లేని సమయంలో రీ-రిలీజ్ లతో ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేయడం పరిపాటిగా మారింది. ఈనేపథ్యంలో బాలీవుడ్ లెజెండ్ అమితాబచ్చన్ ఆల్ టైమ్ క్లాసిక్ హిట్ షోలే రీ-రిలీజ్ కు రంగం సిద్ద మవుతోంది. దాదాపు 50 ఏళ్ల తర్వాత ఈ సినిమా రీ-రిలీజ్ కు రావడం విశేషం. ఈ చిత్రం రీ-రిలీజ్ కూడా ఎంతో ప్రతి ష్టాత్మకంగా జరుగుతుంది. రిలీజ్ కుసంబంధించిన పనులు మూడేళ్లగా జరుగుతున్నాయి. దేశ విదేశాల్లో సినిమాకు సంబంధించి రీ స్టోరేషన్ పనులు జరుగుతున్నాయి. ఇండియాతో పాటు లండన్ థియేటర్లలో...స్టూడియోస్ లో స్టోర్ చేసిన రీల్స్ నుంచి ఉత్తమ క్వాలిటీ విజువల్స్ తో కొత్త వెర్షన్ సిద్దమవుతుంది. అందుకు గానూ కొంత బడ్జెట్ కేటాయించి ఎక్కడా రాజీ పడకుండా పనులు నిర్వహిస్తున్నారు. రీ-రిలీజ్ ను కూడా ఎంతో ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నారు. ముందుగా ఇటలీలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. అంతకు ముందు కొన్ని ప్రీమియర్లు కూడా ఆదేశంలో ప్లాన్ చేస్తున్నారుట. అక్కడ ప్రీమియర్ కు బాలీవుడ్ నుంచి కొంత మంది సెలబ్రిటీలను కూడా స్పెషల్ ఫ్లైట్ లో తీసుకెళ్తారుట.అనంతరం ఇండియాలో షోలే రిలీజ్ అవుతుందని సమాచారం. ఇక్కడ కూడా చాలా ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నారు. కేవలం హిందీలోనే కాకుండా పాన్ ఇండియా లో ఈ చిత్రాన్ని అన్ని భాషల్లో రిలీజ్ చేసే దిశగా ఆలోచన చేస్తున్నారుట. మొత్తానికి మారిని ట్రెండ్ కుతగ్గట్టు షోలో రీ-రిలీజ్ భారీ ఎత్తున ఉంటుం దని తెలుస్తోంది.

# 10 కేజీల బరువు పెరిగి మరీ కెమెరా ముందుకు!



స్వచ్ఛమైన తెలుగు నటి లయ సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ నితిన్ హీరోగా నటిస్తోన్న ‘తమ్ముడు’ సినిమాతో కంబ్యాక్ అవుతోన్న సంగతి తెలిసిందే. హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన లయ అటుపై వివాహం చేసుకుని అమెరికాలో స్థిరపడింది. దీంతో సినిమా అవకాశాలు వచ్చినా నటించలేదు. మళ్లీ చాలా కాలానికి లయ మనసు సినిమాలు కోరుకోవడంతో పాటు, భర్త సహకారం కూడా లభించడంతో మళ్లీ మ్యాకప్ ఎందుకు వేసు కోకూడదు అన్న ఆలోచనతో హైదరాబాద్ లో వాలిపోయింది.‘తమ్ముడు’ సినిమాలో ఛాన్స్ అందకుంది. తాజాగా ఈ సినిమా అంగీకరించడానికి గల కారణాలు లయ రివీల్ చేసింది. ‘కథ వినగానే కంబ్యాక్ అవ్వడానికి ఇదే సరైన సినిమా అనిపించింది. ఇంత బలమైన పాత్రను గతంలో ఎప్పుడూ పోషించలేదు. అందుకే ఈ పాత్ర కోసం పది కిలోల బరువు కూడా పెరిగి కెమెరా ముందుకొచ్చా. గతంలో చేసిన సినిమాలన్నీ ఓ చరిత్ర. దాంతో సంబంధం లేకుండా ఓ కొత్త ప్రయాణాన్ని మొదలు పెడుతున్నా.అమెరికాలో స్థిరపడిన తర్వాత సినిమాలు కూడా చూడటం మానేసాను. చూస్తే బాధపడాల్సి వస్తుందని అలా చేసేదాన్ని. హీరోయిన్ గా ఫాం లో ఉన్నప్పుడే సినిమాలు వదిలేసాను. అక్కడ కొన్నాళ్ల పాటు ఐటీ ఉద్యోగం చేసాను. ఈసినిమా కథను ఓ లైన్ గా దర్శకుడు ఫోన్ లో చెప్పాడు. హైదరాబాద్ వచ్చిన తర్వాత పూర్తి కథ విన్నాను. నితిన్ కి సోదరిగా ఝాన్సీ కిరణ్మయి అనే పాత్రలో కనిపిస్తా.ఎవరికీ భయపడని మనస్తత్వం తనది. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ప్రేక్షకుడికి నా పాత్ర గుర్తుండాలి. అలాంటి మంచి పాత్రలే చేయాన్నదే నా తపన. లయ ఇలాంటి పాత్రలు చేసిందేంటి? అని ఎవరూ మాట్లాడుకోకూడదుఅని తెలిపింది.

Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.